

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

**ఉత్తరాంధ్ర**

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 2-6-2025 పేజీలు: 21


# కర్తవ్యంలో సీపీ దూకుడు

## అందరికీ ఆప్తుడిగా డాక్టర్ శంఖబ్రత బాగ్చీ



- విశాఖలో సీపీ శంఖబ్రత బాగ్చీ పనితీరు భేష్..
- విధులలో నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న సీపీ మార్క్..!
- నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు
- రౌడీషీటర్లు, పాత నేరస్తులపై పోలీసు నిఘా
- విధుల్లో నిర్లక్ష్యం వహించే పోలీసు సిబ్బందిపై కూడా చర్యలు
- పోలీస్ సంక్షేమానికి విశేష కృషి
- సీపీని బదిలీ చేయించేందుకు కొందరు అధికారుల కుట్ర..!
- వీరి వ్యూహాలకు చెక్ పెట్టిన సీపీ..!
- ప్రజా ఆదరణతో విశాఖలో దూసుకుపోతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ



(మేజర్ న్యూస్, విశాఖ క్రైం)

విశాఖ నగరానికి వచ్చిన పోలీస్ కమిషనర్లలో ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందిన వ్యక్తి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ. విధినిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ,ఎటువంటి ఒత్తిళ్లకు లోను కాకుండా, విశాఖ శాంతిభద్రతలకు ప్రధాన్యత ఇస్తూ,నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నారు. అటు వ్యక్తిగతంగానే కాకుండా ఇటు అత్యుత్తమ అధికారిగా కూడా అందరిచే ప్రశంసలు పొందుతున్నారు. చూడడానికి మృదు స్వభావిగా కనిపిస్తున్నప్పటికీ, విధులలో మాత్రం నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. ఎటువంటి పొగడ్తలకు పొంగకుండా,తన వృత్తి శిరోధార్యంగా భావిస్తూ, అందరి అధికారులకు అందుబాటులో ఉంటూ వస్తున్నారు.అటు నేరాల నియంత్రణలో కూడా అవిరళ కృషి చేస్తున్నారు. కిందిస్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేస్తూ విశాఖలో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. సీపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేరస్తులకు ఆయన కొరకరాని కొయ్యగా మారారు. తప్పు చేసిన ఎవరిని కూడా ఆయన వదిలిపెట్టరు.. ఎటువంటి తప్పు చేసినవారినైన వదిలిపెట్టకుండా వారికి అరదండాలు వేయిస్తున్నారు. నేరస్తులు అలాగే రౌడీషీటర్ల పై ఉక్కు పాదం మోపుతున్నారు.

### రౌడీ షీటర్ల పై ఉక్కు పాదం..

సీపీగా బాధ్యతలు తీసుకున్న వెంటనే నేరస్తులు పై అలాగే రౌడీషీటర్లపై ఆయన దృష్టి సారించారు. నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నేరస్తుల చిట్టాను తెప్పించుకొని,వారిపై గతంలో ఉన్న కేసులను పరిశీలించి,వాళ్లు మళ్లీ ఎటువంటి నేరాలు చేయకుండా వారిపై గట్టిగా పోలీస్ నిఘా పెట్టారు. అయినప్పటికీ కొందరు రౌడీషీటర్లు పోలీసులు అంటే భయం లేకుండా మరింత రెచ్చిపోయి వరుస నేరాలకు పాల్పడుతున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వారి మెతగా వారికి కారణంగా రౌడీషీటర్లు మరింతగా రెచ్చిపోతున్నారు. ఈ కారణంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతూ ఉంది. అయితే తమ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయాన్ని సిపి దృష్టికి రాకుండా ఆ స్టేషన్ ఎస్సైలు, సీఐలు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వస్తున్నాయి. పోలీస్ స్టేషన్లలో తమకు న్యాయం జరగకపోవడంతో కొందరు బాధితులు నేరుగా (తరువాయి 2వ పేజీలో)

# తోట్లకొండపై యోగాసనాలు





2వ పేజీలో

### డీసీసీబీ చైర్మన్‌గా కోన తాతారావు

# బాధ్యతల స్వీకరణ నేడు



**విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇన్చార్జిగా కోన తాతారావు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. మర్రిపాలెం డిసిసిబి కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి కూటమి నేతలు పెద్ద ఎత్తున హాజరు కానున్నారు. ఇది ఇలా ఉండగా తాతారావు గతంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ అడ్వైజరీ కమిటీ మెంబర్గా కూడా పనిచేశారు. 2007 -12 మధ్య కోన తాతారావు జీవీఎంసీ లో ఫ్లోర్ లీడర్ గా బాధ్యతలు నిర్వహించారు. అదే సమయంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కీలక భూమిక పోషించారు. ప్రస్తుతం జనసేన పార్టీలో పీఏసీ మెంబర్గా కొనసాగుతున్నారు. కోన తాతారావు సీనియార్టీకి గుర్తింపుగా ఈ పదవి లభించింది అని చెప్పచ్చు.




# తోట్లకొండపై యోగాసనాలు

**విశాఖపట్నం, జూన్ 1, మేజర్ న్యూస్:** విశాఖలో ఈనెల 21వ తేదీన నిర్వహించబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలలో జిల్లాలో పెద్దఎత్తున ప్రజలను భాగస్వామ్యములను చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర వేడుకలలో భాగంగా ఆదివారం ఉదయం 6.30 నుంచి 8.00 గంటల మధ్యలో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం తొట్లకొండపై జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సుమారు 1000 మందితో యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బౌద్ధ గురువులు గౌరవ రాజధమ్మ మయన్మార్, గౌరవ బర్మరే కాంబోడియా, విశాఖపట్నం బౌద్ధ సంఘం సభ్యులు ధర్మచారి, ప్రార్థనలతో యోగాసనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా వేడుకలలో ప్రధాని పాల్గొననున్నారని అన్నారు. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు యోగాసనాలు వేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. సుమారు 5 లక్షల మంది ప్రజలు ఇందులో భాగస్వామ్యం అయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు. యోగాసనాల ద్వారా ప్రపంచ రికార్డు నెలకొల్పేలా కార్యక్రమం చేపడుతున్నట్లుగా కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం విలేజ్ వార్డు స్థాయిలలో యెగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ట్రైనింగ్ సెంటర్లో 100 చొప్పున, మూడు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు యోగాసనాలపై శిక్షణ ఇవ్వడం ఇస్తున్నామని కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా జూన్ 21వ తేదీన నిర్వహించబోయే అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి వచ్చేవారికోసం రవాణా సదుపాయం ఏర్పాటు చేశామని. ప్రపంచ యోగ దినోత్సవం అనంతరం కూడా యోగాను ప్రతీ ఒక్కరూ కొనసాగించేలా ప్రజలలో చైతన్యం తీసుకువస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, భీమిలి ఆర్డిఓ సంగీత మహాదూర్, జిల్లా అధికారులు, నేవీ అధికారులు, బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు, యోగ అసోసియేషన్ ప్రతినిధులు, టూరిజం శాఖ అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యోగాసనాలు నిర్వహించారు.

## వంచనకు పాల్పడిన కూటమి ప్రభుత్వం: బొత్స



**విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పనితీరు నిరసనగా వైసిపి ఈనెల నాలుగో తేదీన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించనుంది. దీనికి సంబంధించిన పోస్టర్ను విధానమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ఆదేశాలు మేరకు 175 నియోజక వర్గాల్లో వెన్నుపోటు దినం పాటిస్తున్నామని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి వంచనకు పాల్పడిందని అన్నారు.సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు.ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏడాదిలో కాలంలో 80 శాతం హామీలను అమలు చేశామని సత్యనారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక వైయస్ఆర్సీపీ శ్రేణులు పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికి రేషన్ తీసివేయడం వలన వృద్ధులు వికలాంగులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో రీవాల్యుయేషన్ లో ఐదు మార్కులకు మించి ఎన్నడూ తేడా రాలేదని కూటమి పాలనలో 20 నుంచి 30 మార్కులు వరకు తేడా వస్తోందని సత్యనారాయణ విమర్శించారు. విద్యావ్యవస్థ పై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి బెదిరి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. నాలుగో తేదీన జిల్లా పరిషత్ నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గొల్ల బాబురావు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, పండుల రవీంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, నియోజకవర్గ సమన్వయకర్తలు, కార్పొరేటర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కర్తవ్యంలో సీపీ దూకుడు



(మొదటి పేజీ తరువాయి)

సిపిఐ ని సంప్రదించి తమ గోడును విన్నవించుకుంటున్నారు. దీంతో స్పందించిన సిపి సదర్ పోలీస్ స్టేషన్ లకు ఈ కేసులను అప్పగించి వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు.

### నగరవ్యాప్తంగా విస్తరిస్తున్న నేరస్తులు..

విశాఖ అభివృద్ధి చెందుతూ ఉండటంతో ఉపాధి కోసం అలాగే వ్యాపారాల కోసం అదే విధంగా ఉన్నత విద్య కోసం చాలామంది ఇతర ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాల నుండి విశాఖకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే ఇలా వచ్చేవారిలో కొంతమంది నేరస్థులు కూడా ఉంటున్నారు. వీరు నగర శివారు ప్రాంతాలలో చిన్న చిన్న ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. వేరు వేరు పనులు చేసుకుంటూ వస్తున్నారు.

రాత్రి అయ్యే సరికి తమ విశ్వరూపం చూపిస్తున్నారు. ఇంటి దొంగతనాలకు అలాగే దోపిడీ దొంగతనాలకు తెగబడుతున్నారు. దోచుకుపోయే ఇల్లును పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రివేళ అక్కడికి వచ్చి ఆ ఇంటిని దోచుకుపోతున్నారు. ఒకవేళ ఆ ఇంట్లో ఎవరైనా ఉంటే వారిని బెదిరిస్తున్నారు అవసరమైతే భౌతిక దాడులు చేస్తున్నారు తప్పదు అనుకుంటే వారిని హత్య చేస్తున్నారు. ఇలాంటి వారిపై కూడా సిపి దృష్టి సారించారు. నగర శివారు ప్రాంతాలలో కూడా పూర్తిస్థాయిలో పోలీస్ నిఘా పెట్టారు. నగర ప్రజల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇస్తున్నారు.

### నగరంలో హల్చల్ చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలు..

కొద్ది సంవత్సరాలుగా నగరంలో అంతర్రాష్ట్ర ముఠాలు హల్చల్ చేస్తున్నాయి.శీతాకాలంలో సీజన్ వస్తే టూరిస్టులు విశాఖకు వచ్చి వెళున్నట్లు, అలాగే అంతర్రాష్ట్ర ముఠా లో గల సభ్యులు కూడా సమయం వచ్చినప్పుడు విశాఖలో చొరబడి, తమ టార్గెట్లను ఫిక్స్ చేసుకొని తర్వాత రెక్కీలు నిర్వహించి భారీ ఎత్తున దొంగతనాలకు పాల్పడుతున్నారు, దీనితోపాటు ఆన్లైన్ మోసాలు కూడా చేస్తున్నారు.కొన్ని కేసులను ఛేదించడం జరిగింది. ఇటువంటి ముఠాలపై సిపి దృష్టి సారించి కేసులో నమోదు అనంతరం విచారణ ప్రారంభించి, వారిని పట్టుకుంటున్నారు. వారు చోరీ చేసిన వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. సిపి ఎక్కడ తగ్గకుండా విధులు నిక్కచ్చిగా వ్యవహరిస్తూ పోలీసులు పరుగులు పెట్టిస్తున్నారు.

### జాతీయ, అంతర్జాతీయ సభలు సమావేశాల విజయవంతంలో కీలకపాత్ర..

విశాఖలో నిర్వహించే జాతీయ అలాగే అంతర్జాతీయ సదస్సులు సమావేశాలు విజయవంతం కావడంలో విశాఖ పోలీసుల పాత్ర చాలా కీలకంగా ఉంది. అలాగే డిప్యూటీ సీఎం,సీఎం, ప్రధాని ఇలా ప్రముఖుల పర్యటనలు విజయవంతం చేయడంలో సిపి పాత్ర ఎంతైనా ఉంది. ప్రముఖుల పర్యటనలకు అలాగే సభలు, సమావేశాలకు. కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటున్నారు. ఈనెల 21న విశాఖలో భారీ ఎత్తున నిర్వహించే యోగ దినోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి పోలీసు శాఖ పరంగా కరుణాకర్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

### అందరికీ ఆప్తుడిగా..

పోలీస్ కమిషనర్ గా ఎన్నో సహా సోపేతమైన నిర్ణయాలు తీసుకుని పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకువచ్చేందుకు ఆయన తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ఎప్పుడు లేనిది ఎవరు చేయలేనిది చేస్తూ ఒక కొత్తవరవడికి శ్రీకారం చుట్టిన వారిలో ఆయన అగ్ర గన్యులు.తన వాట్సాప్ నంబర్ ప్రజలు అందరికీ ఇస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లలో మీ సమస్యలు పరిష్కారం కాకపోతే నేరుగా వాట్సాప్ ద్వారా తనను సంప్రదించి మీ సమస్యలను చెప్పండి, సమస్యల పరిష్కారానికి నేను కృషి చేస్తానంటూ ఆయన హామీ ఇవ్వడం హర్షనీయం. ఈ విషయంలో సీపీకి ప్రజల నుంచి భారీ మద్దతు వచ్చింది.సిపి ఈ కొత్త ప్రయోగాన్ని అందరూ ప్రశంసించారు. అలాగే చాలామంది సమస్యలను పరిష్కరించడంలో ఆయన చాలా చొరవ చూపారు.

### విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు..

అటు నేరస్తులు పైనే కాకుండా పోలీసు శాఖలో సరిగా విధులు నిర్వహించకుండా పోలీసు శాఖకు చెడ్డ పేరుని తీసుకు వస్తున్న అధికారులు అలాగే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారు. తాను సీపీగా చేరినప్పటి నుంచి నేటి వరకు ఎంత మంది అధికారులపై వేటు వేశారు.అవినీతి అక్రమాలకు పాల్పడే వారిపై కొరడా ఝులపిస్తున్నారు. తర తమ బేధం చూపించకుండా ఎవరైనా తప్పు చేసిన ఎ అధికారి పైన అయినా సరే చర్యలు తీసుకునేందుకు ఆయన వెనకడుగు వేయడం లేదు. అదే క్రమంలో ఆయన పోలీసుల సంక్షేమానికి కూడా అహర్నిసలు పనిచేస్తున్నారు. కిందిస్థాయి సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్లలో పోస్టింగులు కూడా వేయిస్తున్నారు. పోలీసుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు. వారి ఆరోగ్యంపై దృష్టి సారించారు.అలాగే పోలీసు కుటుంబ సభ్యులకు కూడా మంచి జరిగేలా చూస్తున్నారు. ఇటువంటి మంచి వ్యక్తి మానవత్వంతో ఆలోచించి ఎదుటి వారికి సహాయం చేసే వ్యక్తి విశాఖ నగరానికి సిపి ఇక రావడం పట్ల అటు పోలీసు కుటుంబ సభ్యులు ఇటు విశాఖ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


### సిపిని బదిలీ చేసినందుకు కుట్ర..?

కొందరు రాజకీయ నాయకులు అలాగే కింద స్థాయి పోలీసు సిబ్బంది సిపిని విశాఖ నుంచి బదిలీ చేయించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు గట్టిగా వస్తున్నాయి!! ఇటీవల చందనోత్సవం సందర్భంగా జరిగిన ప్రమాదం దృష్ట్యా అందులో పోలీసుల వైఫల్యం కూడా ఉందంటూ ఆరోపణలు చేస్తూ సిపి ని తక్షణమే విశాఖ నుంచి బదిలీ చేయాలని చాలా ఒత్తిడి వచ్చింది.చివరకు అమరావతి వరకు కూడా ఈ విషయం పంచాయతీ గా వెళ్ళింది. అయితే ప్రభుత్వ మాత్రం నిజ నిజాలు నిర్ధారణ చేసుకొని చర్యలు తీసుకుంటామని చెప్పింది. కానీ ఇప్పటి వరకు సిపి బదిలీపే మాత్రం ఎటువంటి ప్రకటన అయితే చేయలేదు. కొందరు అనవసరంగా రాద్ధాంతం చేస్తూ సీపీపై లేనిపోని ఆరోపణలు గుప్పిస్తూ,ఆయనకు చెడ్డపేరు వచ్చేలా చేస్తున్నారు.ఇందులో కిందిస్థాయి పోలీస్ అధికారుల ప్రమేయం కూడా ఉన్నట్లు ఆరోపణలు పోలీసు గోడల నుండి బయటకు వచ్చాయి! ఏదిఏమైనాప్పటికీ కూడా సిపి విశాఖలో నేరాల నియంత్రణకు చాలా కష్టపడి పని చేస్తున్నారు. కానీ కొందరు కింద స్థాయి అధికారులు మాత్రం ఆయన ఆదేశాలు పట్టించుకోకుండా ఇష్టంగా వ్యవహరిస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ పోలీసు శాఖకు చెడ్డ పేరుని తీసుకువస్తున్నారు.కమిషనరేట్ పరిధిలో కుల రాజకీయాలు చేస్తూ ఐపీఎస్ అధికారులను టార్గెట్ చేయడం కమిషనరేట్ లో షరా మాములే.. కాకపోతే ఈసారి కొందరు ట్రాండ్ మార్చారు.వీరికి అనుకూలం గా పోలీసు బాస్ అనుకూలం గా ఉండకపోవడం తో తప్పుడు ప్రచారాలకు వీరే ముందంజలో ఉన్నట్లు నిఘా వర్గాలే చెబుతున్నాయి.ఎవరు ఎన్ని చేసిన ప్రజా ఆదరణ పెరుగుపోవడం తో సీపీ శంకర్ బత్రబగ్చి మార్క్ కొట్టలేకపోయారు.దీనితో రాష్ట్ర ప్రభుత్వం కూడా వీరి పెట్టిన కొర్రీలను కూడా తిప్పి కొట్టినట్లు తెలుస్తోంది!




## వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు
- పోస్టర్లు ఆవిష్కరణ చేసిన శోభ హైమావతి



**అచ్చుతాపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** యలమంచిలి మాజీ ఎమ్మెల్యే మరియు ప్రస్తుత వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కన్నబాబు రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశం మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాబోయే జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినోత్సవానికి కార్యక్రమానికి ఈ సమావేశం కార్యక్రమానికి పెట్టడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులు అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంటు పరిశీలికులు అనకాపల్లి పార్లమెంటు పరిశీలకులు శోభా ఐమావతి అనకాపల్లి జిల్లా మహిళా విభాగ అధ్యక్షులు సుజాత మరియు నాలుగు మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు వివిధ అనుబంధ విభాగ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రేషన్ డిపోను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మునగపాక, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో వెంకటాపురం గ్రామంలో రేషన్ డిపోలో సరుకులు పంపిణీ ఆదివారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చేతుల మీదుగా ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఉదయం ఎనిమిది నుంచి 12, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని, తూకల్లో,సమయపాలనలో తేడా వస్తే సహించేది లేదని అన్నారు, గత ప్రభుత్వంలో సరుకులు ఎప్పుడు తీసుకుంటున్నాము తెలియని అయోమయ పరిస్థితి ప్రజలు ఉండేవారని, ప్రజలు కష్టాలు తీర్చే విధంగా కోటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయాలని, పూర్తిగా నడవలేని పరిస్థితిలో ఉన్న వికలాంగులు, వృద్ధులకు వాళ్ల ఇంటికే రేషన్ డీలర్లు సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, కూటమి నాయకులు టెక్కలి పరుశురాం, దొడ్డి శ్రీనివాసరావు, కాళ్ళ చంద్రమోహన్, పాలిపిని సత్యనారాయణ, ఏవి సత్యనారాయణ,మొల్లేటి ఆనంద్, ఎల్లపు సంతోష్,, కోయిలడ గంగాధర్, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారుల కోరిక మేరకే డిపోలలోనే రేషన్ సరుకులు

### ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



**రావికపతం, జూన్ 1, మేజర్‌న్యూస్:** మెజార్టీ వినియోగదారుల కోరిక మేరకే డిపోల లోనే రేషన్ సరుకులు సరఫరాకు నిర్ణయించామని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండలంలో మేడివాడలో డిపో ద్వారా రేషన్ సరుకులు సరఫరా కార్యక్రమాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూలి పని మానుకొని రేషన్ వాహనం. కోసం ఎదురుచూసే వాళ్ళమని పలువురు వినియోగదారులు తమ వద్ద గోడు వెల్లబుచ్చుకున్న క్రమంలో తిరిగి రేషన్ డిపోల ద్వారా సరుకులు సరఫరా కార్యక్రమాన్ని పునరుద్ధించామని తెలిపారు ప్రతి నెల ఒకటి నుంచి 15వ తారీకు వరకు వినియోగదారులు ఖాళీ సమయంలో డిపో కి వెళ్లి సరుకులు తెచ్చుకోవాలిని తెలిపారు. కొత్త రేషన్ కార్డు మంజూరు , సభ్యులు చేర్పులు, కు నిరంతరంగా సచివాలయంలో అవకాశం కల్పించమన్నారు దీనిపై రేషన్ షాప్ డీలర్లు, రెవెన్యూ సిబ్బంది వారి పరిధిలోని ప్రజలను చైతన్యపరిచి నూటికి నూరు శాతం ప్రజలకు రసం సర్కిల్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం నిర్వాకం వలన ఆర్థికంగా లోటు ఉందని అయినప్పటికీ నియోజకవర్గంలో అన్ని రహదారులు వంతెనలు, అభివృద్ధి పరస్తమన్నారు. అలాగే ఆలస్యమైనప్పటికీ సూపర్ సిక్స్ పథకాలని కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ లీలానాగ వెంకటరత్నం, సూపర్ సర్పంచ్ వజ్రపు శివ, మండల పార్టీ అధ్యక్షుడు రాజాన కొండ నాయుడు, తాసిల్దార్ బి వెంకటరమణ రేషన్ డిపో డీలర్ సింగంశెట్టి మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లం పల్లి ఈశ్వరరావు పై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

### వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు



**నర్సీపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** శనివారం రాత్రి సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో పాల్గట్ సెంటర్ వెంకు నాయుడుపేట రోడ్డులో జరిగిన సంఘటనను నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు వివరాలు వెల్లడించారు. దళిత సమాజ వర్గానికి చెందిన బలిఘట్టం ప్రాంతానికి చెందిన అల్లంపల్లి ఈశ్వరరావు అనే వ్యక్తిని పప్పల వరప్రసాద్ నాయుడు( నాయుడు). రేలంగి రాజేష్ అనే ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపరచినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు విలేకరులకు తెలిపారు. పాల్గెట్ సెంటర్లో అల్లంపల్లి ఈశ్వరరావు అనే వ్యక్తితో గొడవ జరుగుతుందని పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు వెంటనే పోలీసులు పంపించి గాయపడిన ఈశ్వరరావును ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తము జాయిన్ చేసి స్టేట్మెంట్ రికార్డు చేశామని గాయపరిచిన ఇద్దరు వ్యక్తులను గుర్తించామని తెలిపారు. జరిగిన సంఘటనను డిఎస్పి మరియు ఉన్నత అధికారుల దృష్టికి వెళ్ళామని. సంఘటన జరిగిన ప్రాంతాన్ని సిసి ఫుటేజీల ద్వారా పరిశీలన చేసి బాధ్యులైన ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడానికి టెక్నాలజీను ఉపయోగించి మూడు బృందాలుగా గాలించి అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇద్దరు పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని డిఎస్పి విచారణ చేస్తారని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు గాయపరిచిన పప్పల వరప్రసాద్ (నాయుడు) పై 17 కేసులు. అల్లం పెల్లి ఈశ్వరరావు పై 9 కేసులు ఉన్నాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పత్రిక సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్లు. రమేష్. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# మినీ మాల్స్ గా రేషన్ షాపులు...

- సరసమైన ధరలకు సరుకులు
- శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 1, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో రేషన్ షాపులను మినీ షాపింగ్ మాల్స్ గా మార్పు చేయుటకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తెలిపారు. రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ పథకాన్ని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదివారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం పునః ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక 84 వ వార్డు కోట్ని వీధి 15 నెంబర్ చౌక ధరల దుకాణంలో లబ్ధిదారులకు సరుకులు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వాహనాల ద్వారా ఇంటికి సరుకులు పంపిణీ సక్రమంగా అమలుకాని కారణంగా ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపులు ద్వారా సరుకులు పంపిణీ పథకాన్ని ప్రభుత్వ మరల ప్రవేశపెట్టినట్లు తెలిపారు. వాహనం కోసం పేద ప్రజలు పనులు మాని ఎదురుచూడడం ద్వారా సమయాన్ని, ఆదాయాన్ని కోల్పోయేవారు అన్నారు. రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేయడం వల్ల ఎనిమిది వందల కోట్ల రూపాయలు నష్టం వస్తున్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సౌకర్యం దృష్ట్యా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ షాపులను భవిష్యత్తులో మినీ షాపింగ్ మాల్ గా మార్పు చేయనున్నట్లు తెలిపారు. కంపెనీల ద్వారా సరుకులు హెూల్ సేల్ ధరల కొనుగోలు చేసి ప్రజలకు సత్సమైన ధరలకు అందించనునట్లు తెలిపారు. వ్యాపారులకు అదనపు ఆదాయం కల్పించడం జరుగుతుందన్నారు.



రేషన్ షాపులను క్రమబద్ధీకరించడం జరుగుతుందని, లబ్ధిదారులకు కొత్త కార్డులు జారీ, మార్పులు చేర్పులకు అవకాశం కల్పించడం జరిగిందని, సచివాలయాల ద్వారా ఈ సేవలు పొందవచ్చునని తెలిపారు. త్వరలోనే లబ్ధిదారులకు స్మార్ట్ కార్డు పంపిణీ చేయడం జరుగుతుందని, పారదర్శక లావాదేవీల కొరకు డిజిటల్ పేమెంట్ విధానం కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం మొబైల్ వాహనాలు కలిగి ఉన్న వాహనదారులకు ప్రయోజనం కలిగించేలా వాహనాలను వారే నిర్వహించుకునే విధంగా అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, రెవెన్యూ డివిజన్ అధికారి షేక్ అయిషా, జిల్లా సరఫరా అధికారి కె ఎల్ ఎన్ మూర్తి, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్ఎం రాధాకృష్ణ, విజిలెన్స్ కమిటీ సభ్యులు కాంద్రేగుల వెంకటరమణ, తాసిల్దార్ బి. విజయ్ కుమార్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.




## మీ పిల్లల భవిష్యత్ .. మీ చేతుల్లోనే..!: పల్లవి



**నెల్లిమర్ల, జూన్ 1, మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని సెంచూరియన్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి. పల్లవి అన్నారు. ఆదివారం బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతి కోసం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు పిల్లల మంచి, చెడుల గురించి పిల్లలకు విడమరచి చెప్పేవారని, నేడు ఎవరికి వారే కుటుంబంగా ఏర్పడటం వల్ల ఈ సమస్య ఎక్కువగా ఉందన్నారు. ఎదిగే వయసులో పిల్లలు తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీన్ డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ వ్యవసాయ విద్యలో గల ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ఏయే రంగాల్లో ఎలాంటి శిక్షణనిస్తొన్నారో పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ మాట్లాడుతూ వ్యవసాయ రంగం దేశానికి వెన్నెముక వంటిదని అటువంటి రంగంలో తమ పిల్లలను చదివిస్తొన్న తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షల్లో ఎలా సంసిద్ధులు కావాలో వివరించారు. డాక్టర్ మాధవరావు పరీక్ష విధానం గురించి తెలిపారు. ఐక్యూఎసి హెడ్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. ఆచార్యులు మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తీసుకునే మంచి నిర్ణయాలు జీవితాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తాయని, తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే అదః పాతాళానికి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. అనంతరం డీన్ డాక్టర్ సన్నీ డయాల్ తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చౌకధరల దుకాణాలు పునఃప్రారంభం





**చీపురుపల్లి జూన్ 1 మేజర్ న్యూస్:** ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో కార్డు దారులకు రేషన్ సరుకులు ఇచ్చి మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు కోరారు. చౌకధరల దుకాణాలను కళా వెంకటరావు ఆదివారం పట్టణంలోని కస్పా వీధిలో ప్రారంభించారు. అంతకుముందు అక్కడే ఉన్న షిరిడీ సాయి ఆలయంలో బాబాని దర్శించుకొని పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో రేషన్ షాపుల పునః ప్రారంభం కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలో రేషన్ షాపును ప్రారంభించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కార్డుదారులకి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సరుకులను లబ్ధిదారులకు సకాలంలో అందించాలని డీలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ రాజారావు, ఎన్డీయే కూటమి నాయకులు ఇప్పిలి నీలకంఠం, విసినిగిరి శ్రీనివాసరావు, టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, రామచంద్రుడు, మహంతి అప్పలనాయుడు, ఆరతి సాహు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా పారదర్శకంగా సరుకులు పంపిణీ



**నెల్లిమర్ల, జూన్ 1, మేజర్ న్యూస్:** రేషన్ షాపుల ద్వారానే పారదర్శకంగా సరుకులు పంపిణీ చేయనున్నట్లు సర్పంచి పతివాడ అప్పన్న, కూటమి నాయకులు పతివాడ గోవిందరావు, మొయిద లక్ష్మణరావు తెలిపారు. ఆదివారం మండలంలోని కొండగుంపాం రేషన్ షాపు ద్వారా లబ్ధిదారులకు రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుంచి డీలర్లే రేషన్ దుకాణాల ద్వారా ప్రతినెలా ఒకటో తేది నుంచి 15వరకూ నిత్యావసరాలు పంపిణీ చేస్తారని చెప్పారు. లబ్ధిదారులు సమీపంలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. కార్యక్రమంలో డీలర్ పతివాడ శంకరరావు, వైస్ సర్పంచి మీసాల ఆదినారాయణ, వార్డు సభ్యులు రెడ్డి సన్యాసి నాయుడు, మొయిద రాంబాబు, కూటమి నాయకులు పతివాడ శంకరరావు, పతివాడ పోతునాయుడు, రెడ్డి సత్యం, పతివాడ త్రినాథ్, వలిరెడ్డి ప్రసాద్, పతివాడ భాస్కరరావు, మహంతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి,జూన్ 01: మేజర్ న్యూస్:** శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని బొబ్బిలి నూతన మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన ఆదేశాల మేరకు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గౌ.గుమ్మడి సంధ్యారాణి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. ఈయనతో పాటు తెలుగు దేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు మరియు మరిపి తిరుపతి రావు, అల్లాడ భాస్కరరావు,కాకల వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్స్ స్వర్ణ విజేతకు మంత్రి ఘన సన్మానం



**బాడంగి, జూన్ 1, మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్స్ క్రీడల్లో విజయకేతనం ఎగురవేసిన దివ్యాంగ విద్యార్థి రాజాన అజయ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. విజయనగరం జిల్లా బాడంగి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అజయ్, ఇటీవల ఏలూరు సమీపంలోని హీల్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్స్ పోటీలలో 100 మీటర్ల పరుగులో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో శనివారం విజయనగరం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ మరియు ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాసరావు అజయ్‌ను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. మంత్రి గారు అజయ్‌ను ప్రోత్సహిస్తూ, అతని విజయాన్ని జిల్లా గర్వంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని మెట్లు ఎక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి (డీఈఓ) మాణిక్యం నాయుడు, డిఆర్ఓ మురళి, సమగ్ర శిక్ష ఏపీ సీఈఓ డా. రామారావు, ఐఈ కోఆర్డినేటర్ సూర్యారావు, బాడంగి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అజయ్‌ను తీర్చిదిద్దిన స్పెషల్ ఎడ్యుకేటర్, స్పెషల్ ఒలింపిక్స్ కోచ్ కొల్లి ఈశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు.

అజయ్ సాధించిన ఈ ఘనత, ఇతర విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను నిరూపించుకున్న అజయ్ జాతీయ స్థాయిలోనూ మరింత విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు.

## సాంబరాజు మృతిటీడీపీకి తీరని లోటు

### టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి



**గుర్ల, జూన్ 1, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ కొద్దిరోజుల క్రితం మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాంబరాజు మృతి గుర్ల మండల తెలుగుదేశం పార్టీకి తీరని లోటని టీడీపీ సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర విద్యార్థిసేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి అన్నారు. ఆదివారం మండలంలోని కెల్ల గ్రామంలో ఉన్న సాంబరాజు స్వగృహానికి టీడీపీ, జనసేన నాయకులతో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా స్వర్గీయ సాంబరాజు చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. అనంతరం డాక్టర్ సుంకరి మాట్లాడుతూ ఈ ప్రాంత టిడిపి అభివృద్ధికి, వైభవానికి స్వర్గీయ సాంబరాజు చేసిన సేవలు శ్లాఘనీయం అన్నారు. 1994లో నిరక్ష్యరాస్యుడైన అప్పటి టీడీపీ నాయకులు స్వర్గీయ పొట్నూరు సూర్యనారాయణకు పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే అతనిని గెలిపించడంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. కాంగ్రెస్ కంచుకోట అయిన సతివాడ నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెప లాండించిన ఘనత సాంబరాజుకు దక్కుతోందన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ, వారి కుటుంబ సభ్యులకు టీడీపీ ఎల్లవేళలా అండగా ఉంటోందని అందిస్తోందని భరోశానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జనసేన పార్టీ ప్రచార విభాగం కార్యదర్శి కోట్ల కృష్ణ మాట్లాడుతూ, జనసేన పార్టీ తరపున ఘన నివాళులర్పిస్తూ సాంబరాజు కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటోందని భరోసానిస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గుర్ల మండల టీడీపీ సీనియర్ నాయకులు గేదెల అప్పలనాయుడు, వల్లూరు భాస్కరరావు, అప్పల రాము, పాలవలస గ్రామ టిడిపి అధ్యక్షులు వల్లూరు బంగారునాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



**పూసపాటిరేగ, జూన్ 1, మేజర్ న్యూస్:** జవాబిదారితనం, పారదర్శకత కోసమే నిత్యవసర వస్తువులను రేషన్ డిపోల ద్వారా పాత పద్ధతి విధానంలో అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. భోగాపురం మండలంలోని ముంజేరు గ్రామంలో ఉన్న రేషన్ డిపో ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదగా ఆదివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిత్యా సర్వస్తువుల పంపిణీ కార్యక్రమం అస్తవ్యస్తంగా ఉండేదని, వాహనాల ద్వారా పంపిణీ చేసే నిత్యవసర వస్తువులు సారి మళ్ళీ పోయేవని, లబ్దిదారులు జరుగుతున్న నష్టాలను నివారించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాత పద్ధతి విధానానికి శ్రీకారం చుట్టాలన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత, జవాబిదారితనం, ముందు చూపుతో రాష్ట్రంలో అభివృద్ధి ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వెన్నుపోటులో చంద్రబాబుకు మించిన వారు లేరు..

**- వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ - జూన్ 4న శాంతియుత నిరసన పోరాటం - ఇచ్చిన హామీలు మరచి, ప్రజలకు వెన్నుపోటు - లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం తో అరాచక పాలన - మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్**

**నరసన్నపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట వైసిపి పార్టీ కార్యాలయంలో వెన్నుపోటు దినం పోస్టర్ను ఆవిష్కరించిన మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక వెన్నుపోటు పొడిచిన వైనాన్ని, హామీలు ఇచ్చి వాటిని మరిచిన వైనాన్ని ప్రజలకు వివరించేందుకు ఈనెల 4వ తేదీన రాష్ట్ర మొత్తం మీద నియోజకవర్గస్థాయిలో వెన్నుపోటు దినం వైయస్సార్సీపీ నిర్వహిస్తుందని ధర్మాన అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. గత వైసిపి ప్రభుత్వం ప్రతినెల సంక్షేమ క్యాలెండర్ మేరకు విద్య, వైద్యము, సంక్షేమము, వ్యవసాయ రంగాలకు చేయూతనందిస్తూ, అభివృద్ధిని సంక్షేమాన్ని పరుగులు పెట్టించిందని, కల్లబొలి మాటలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం సంక్షేమాన్ని అభివృద్ధిని మరచి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, ప్రజలు మోసానికి గురయ్యారని, ప్రజలు గత ప్రస్తుత ప్రభుత్వాల పాలన తేడాలు గమనించి చంద్రబాబు చేస్తున్న మోసపూరిత పాలనకు బుద్ధి చెప్పేందుకు, ఇచ్చిన హామీలు అమలు చేయమని కోరుతూ వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే



జూన్ 4 వెన్నుపోటు దినం విజయవంతం చేయాలని అన్నారు. అన్యాయము మోసాలు అరాచకాలు అక్రమాలు పునాదులుగా సాగుతున్న చంద్రబాబు వెన్నుపోటు పాలనను ప్రజలు వ్యతిరేకించాలని ధర్మాన కృష్ణదాస్ సూచించారు. నాడు మామను వెన్నుపోటు పొడిచి అధికారం సంపాదించిన చంద్రబాబు నేడు ప్రజలను వెన్నుపోటు పొడిచారని ధర్మానన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రెడ్ బుక్ రాజ్యాంగం పేరిట లోకేష్ సాగిస్తున్న అరాచక వ్యవస్థకు ప్రభుత్వ పెద్దలు సహకరిస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని దానికి వ్యతిరేకంగా శాంతియుత పోరాటాలను వైసీపీ కొనసాగిస్తుందని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో హింస రాజకీయాలకు తోవ లేకుండా 4వ తేదీన శాంతియుత నిరసన వెన్నుపోటు దినంతో పోరాటాలు మొదలు అవుతాయని ధర్మాన కృష్ణ దాస్ అన్నారు .మాజీ డి సి సిబి చైర్మన్ కరిమిరాజేశ్వరరావు, ఎంపీపీలు ఆరంగి మురళీధర్, వాన గోపి, ముద్దాడ బైరాగి నాయుడు, జడ్పిటిసి చింతు అన్నపూర్ణ రామారావు, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్ వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**పోలాకి, జూన్ 1, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం,మబగాం గ్రామంలోని స్వగృహంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య - గ్రీష్మ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించి స్వామివారు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## లబ్ధిదారుల సౌకర్యం కోసమే రేషన్ డిపోలు

**ఆమదాలవలస రూరల్, జూన్ 1, మేజర్‌న్యూస్:** రేషన్ డిపోల ద్వారా కార్డుదారులకు అందిస్తున్న సరుకులను ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా ప్రజలకు అందించడమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే, పీయుసీ చైర్మన్ కూన రవి కుమార్ అన్నారు. అముదాలవలస పట్టణంలో శివన్నారాయణ క్వార్టర్స్ , ఆమదాలవలస మండలంలో గాజుల కొల్లివలసలో ఉన్న రేషన్ సరుకుల డిపోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు చౌక ధరల దుకాణాలు గత జగన్ ప్రభుత్వంలో ఇంటింటికి అందిస్తామంటూ గొప్పలు చెప్పారని కనీసం వాటిని ఆచరించలేదని అన్నారు. ఎం డి యు వాహనాలు ద్వారా ఇంటింటికి సరుకులు అందిస్తామని చెప్పి నెలలో రెండు రోజులు ఆ గ్రామంలో ఒక దగ్గర వాహనం ఉంచి సరుకులు అందించారని, ప్రజలు సరుకులు కోసం నిరీక్షణ చేశారే తప్ప ఏ ఒక్కరికి ఇంటింటికి అందించలేదని మండిపడ్డారు. ఎంతోమంది ప్రజలు ఆ సరుకులు అందక చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక చాలామంది ప్రజలు పనులు మానుకొని ఇంటిదగ్గర పడిగాపులు కాచేవారని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం మరలా డీలర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిందని ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజలకు సక్రమంగా బియ్యం పంపిణీ చేయక, మిగిలిన వేలాది టన్నులు బియ్యాన్ని కాకినాడ, విశాఖపట్నం పోర్టులకు అక్రమబియాన్ని వైకాపా నాయకులు తరలించుకుని వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షలాది టన్నుల అక్రమ బియ్యాన్ని పట్టుకుందన్నారు. వీటిని అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి 12 గంటల వరకు, అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ డీలర్లు దుకాణాల వద్ద అందజేస్తారని తెలిపారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరములు దాటిన వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు రేషన్ డీలర్లు అందిస్తారని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, బోయిన సునీత, జీడి ప్రసాద్, నాగళ్ళ మురళి, శ్రీకాకుళం డిఎస్ఓ సూర్యప్రకాశరావు, తాసిల్దార్ రాంబాబు, సి ఎస్ డి టి హనుమంతు మురళీమోహన్, డీలర్లు పాతిన రమణమూర్తి, ప్రగడ వెంకటరమణ, పొలం శ్రీనివాసరావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 4న వెన్నుపోటు దినం విజయవంతం చేయండి

**వైకాపా పార్టీ అధ్యక్షుడు హేమసుందరరాజు**



**కోటబొమ్మాళి, జూన్ 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాద్కెనా ప్రజలకు చేసింది శూన్యమని, దీనికి నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం టెక్కలి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నా ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్చందంగా జూన్ 4వ తేదీ ఉదయం 9 గంటలకు టెక్కలి వైఎస్సార్ జంక్షన్ వద్దకు అధిక సంఖ్యలో చేరుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అద్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు కోరారు. ఈ మేరకు ఆయన కోటబొమ్మాళిలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు దుబ్బ వెంకటరావు , బొడ్డు అప్పన్న లతో కలిసి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతి నెలా సంక్షేమ క్యాలెండర్ అమలయ్యేదని, క్రమం తప్పకుండా ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేవని గుర్తు చేశారు. కూటమి పాలన వైఫల్యాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా పార్టీ నాయకులంతా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## కుమ్ములాటలే దేశం నేతల ప్రధాన ఎజెండా ?

**- అద్వాహ్న రహదారులకు పట్టించుకోని దేశం నేతలు - సమస్యలు పట్ల చిత్తశుద్ధి లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు - ఎమ్మెల్యే ప్రసన్నం కోసం నేతలు పడరాని పాట్లు**



**కొత్తూరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో తెలుగుదేశం నేతలు కుమ్ములాటలే ప్రధాన అజెండా పనిచేయడం తప్ప ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. మండలంలో పలు ప్రధాన సమస్యలు పరిష్కారించడానికి తగిన నాధుడు లేక పరిష్కారం కోసం ఆకాశం వైపు చూస్తు న్నాయి. ఆ బస్ సర్వీసులు నిలిపి వేయడం తో ఒడిశా వెళ్లేందుకు ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. ఈ సర్వీస్ రద్దు కావడం తో గిరిజనులతో సహా మైదాన ప్రాంత వాసులకు ఉన్న సౌకర్యం పునరుద్దరించాలన్న విజ్ఞప్తిని దేశం పార్టీ నేతల్లో కన్పించడం లేదని గిరిజనులు వాపోతున్నారు. అదేవిధంగా శ్రీకాకుళం నుండి కడుము,బాలద గ్రామాలకుఉన్న బస్ సర్వీసులు ఊడిపోయినా పట్టించుకొనే వారు కరువయ్యారు. ఇక మండలంలో రహదారుల సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. ఇదిలా ఉండగా సిర్సువాడ -కుంటిభద్ర రోడ్డు, అలికాం - బత్తిలి ఆర్ అండ్ బి ప్రధాన రహదారికి స్థానిక యస్ సి హాస్టల్ వద్దఏర్పడిన భారీ గోతులు, మరియు పాలకొండ -హడ్డు బంగి ఆర్ అండ్ బి రహదారి కి నివగాం యస్ సి వీధి దగ్గర ఏర్పడిన గుంటలకు ఇప్పటి వరకు మోక్షం లేదు. కనీసం ఆర్ అండ్ బి అధికారుల్లో చలనం లేదు.ఈ రోడ్లు కు యన్ ఆర్ జి ఇ యస్ పథకం నుండి నిధులు మంజూరైనట్లు దేశం నేతలు మీడియా సమావేశాలు పెట్టి ప్రకటనలు చేశారు. ప్రకటనపై ఉన్న శ్రద్ద పనులు పై కనబరచడం లేదన్న విమర్శలు విన్పిస్తు న్నాయి. సిర్సువాడ రోడ్డు పనులు అర్ధంత రంగా నిలిపి వేయడం పై ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం పై గ్రామస్తులు ధర్నా చేసిన సంగతి విదితమే. మండలంలో సుమారు 1200 ఎకరాల సాగుభూమికి నీరు అందించే హడ్డుబంగి గెడ్డ మహాసింగి వద్ద చెక్ డాం నిర్మించాలని రైతులు కోరుతున్నా పట్టించుకొనే నేతలు కన్పించడం లేదు.ముఖ్యంగా దేశం కుమ్ములాటలు వల్ల ఇంజనీరింగ్ అధికారులు పనిచేయడం లేదన్న విమర్శలకు పరిష్కారం ఎప్పుడో మరి.

# రేషన్ డిపోలో సరుకులు పంపిణీ

**ఆరిలోవ, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారారేషన్ కార్డ్ లబ్ధిదారులు కు రేషన్ పంపిణి నిర్ణయం తీసుకున్న సందర్భంగా విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 12వ వార్డు, డిపో నెంబర్ 228 ను రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యారావు ప్రారంభించి సరుకులు పంపిణీ చేశారు. అనంతరం రేషన్ ఆరిలోవ ఉన్న డిపోలలో రేషన్ పంపిణిని పర్యవేక్షించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, పార్లమెంట్ కమిటీ సెక్రటరీ ఏడువాక సన్యాసిరావు,వార్డు సెక్రటరీ పోతిన భరత్, నమ్మి గణేష్, రాపర్తి గణపతి, నాయకులు, పాల్గొన్నారు.



# వైయస్సార్సీపి ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ



**కూర్మన్నపాలెం, గాజువాక, జూన్ 1, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో ని పాత వడ్లపూడి ఎస్సీ కాలనీ లో 87వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఇల్లపు రాము ఆర్థిక సహాయంతో ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో నిరుపేదల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గాజువాక వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, గాజువాక మొదట శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు. అనంతరం గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యాదీవెన రూపంలో ప్రతి విద్యార్థికి 15000రూ వేసి ఆర్థికంగా ఆదుకున్నారని, అంతేకాకుండా ప్రతి పేదవాడికి మంచి జరిగిందని, ప్రతి పథకంలో ప్రజల సొమ్ము ప్రజలకు చేరే విధంగా అనునిత్యం ప్రజాపాలనందించారని కొనియాడారు.. అనంతరం చింతలపూడి వెంకట రామయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అవ్వ తాతలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి నెల 1వ తేదీన వాలంటరీ వ్యవస్థ ఇంటికి వచ్చి పింఛన్ సొమ్ము అందజేసేవారు అని కానీ ఇప్పుడు అవతాతలు పింఛన్లు తీసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడున్న అధికారి పార్టీ పింఛన్ సొమ్ములు అలాగే రేషన్ సరుకులు ఇంటింటికి వ్యాన్లో తీసుకువచ్చి ఇచ్చేవారని ఇప్పుడు డిపోల్లోకి వెళ్లి తీసుకోవాల్సిన దౌర్భాగ్యం పట్టిందని పేద ప్రజల సంక్షేమ పథకాలు అందజేయడంలో పూర్తిస్థాయిలో విఫలం అయిందని అన్నారు. 87వ వార్డు సీనియర్ నాయకులు ఇల్లపు రాము మాట్లాడుతూ మీ అందరి ఆదరణలు నా పై ఉండాలని మీ ఆశీస్సులు ఉంటే పార్టీ కోసం అనునిత్యం కష్టపడుతూ మరెన్నో కార్యక్రమాలు చేస్తానని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు గాజువాక ఇంచార్జ్ తిప్పలు దేవన్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య కలిసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేసే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన ఇల్లపు రాముకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, మార్పు శేషు, బొడ్డ గోవింద్, కర్రీ నాగేశ్వరరావు, గుంట్ల శ్రీను, పూడి ఆనంద్, శివారెడ్డి, జొన్నకూటి విజయ్ కుమార్, కర్రీ వెంకటేష్, శివప్రసాద్, ఎస్ పాపారావు, మోది నాయుడు, కే. పరిపల్లి, బడగల రాము,మల్ల సూరిబాబు, సత్తిబాబు, వాండ్రాసి సన్యాసిరావు,దొడ్డి కనకరాజు, బుల్లెట్ రమణ, డబ్బాల సత్తిబాబు, మార్పు గోవిందా, దాసరి అప్పడు, కర్రీ నాగేశ్వరరావు, ప్రగడ రాము, మింది రాజు, సేనాపతి అప్పారావు మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రేటర్ విశాఖ 66వ వార్డులో రేషన్ డిపోలు పునః ప్రారంభం



**గాజువాక, జూన్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం గాజువాక జోన్ లోని 66వ వార్డులో గల అన్ని రేషన్ డిపోలను పున ప్రారంభించారు. ఇది మంచి ప్రభుత్వం, 66 వార్డులో గల రేషన్ డిపోలలో అందరికీ అందుబాటులో అంతకంటే మెరుగైన సేవలతో ఒక నెలలో 15 రోజులు వరకు ఉదయం కానీ సాయంత్రం కానీ వినియోగదారుడుకి సరుకులు తీసుకునే వెసులుబాటుకి కూటమి ప్రభుత్వం ఆదివారం నుండి ప్రారంభించడం జరిగింది. కూటమి నాయకులు, జనసేన నాయకులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు, నూతన కార్యవర్గం, మహిళా సోదరీమణులు, అందరూ పాల్గొన్నారు, ప్రజల నుండి ప్రభుత్వం కోసం మంచి స్పందన వచ్చిందని 66 వార్డు టిడిపి అధ్యక్షుడు గోమాడ వాసు హర్షం వ్యక్తం చేశారు.

# డిపోల ద్వారా రేషన్ పంపిణీ

**– దివ్యాంగులకు ఇంటివద్దే పంపిణీ – రేషన్ కోసం పడిగాపులు కాసే పని లేదు –జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు**



**పెద గంట్యాడ, జూన్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత రేషన్ కోసం ప్రజలు ఆదివారం నుంచి పడి గాపులు కాసే పని లేదని జీవీఎంసీ టిడిపి పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 76 వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు అన్నారు. రేషన్ డిపోల వద్దే రేషన్ పంపిణీ కార్య క్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. వార్డు పరిధిలో హౌసింగ్ బోర్డ్ కాలనీ, రామచంద్ర నగర్ లో ఉన్న డిపోల వద్ద కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో లబ్ధి దారులకు రేషన్ సక్రమంగా అందేది కాదని, రేషన్ కోసం పడి గాపులు కాసే వారని దీని ప్రజలు ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకుని రేషన్ డిపోల వద్దే రేషన్ మరల అందించేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. అన్ని వేలల ప్రజలకు రేషన్ అందుతుందని, దివ్యాంగులకు ఇంటివద్దే రేషన్ పంపిణీ జరుగుతుందని అన్నారు. దీనిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్య క్రమంలో వార్డు అధ్యక్షుడు బొసెట్టి అప్పారావు, సుదర్శన్, ఉగ్రం, వియ్యపు వెంకన్న, జిలకర రమణ, వియ్యపు వెంకన్న, రాజా, పాముల ఉమ, రోహిత్, బొడ్డు సత్యారావు, అనిత, నాయుడు, వేణు గోపాల నాయుడు, భువనేశ్వరి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన పర్యాటక ప్రాంతాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకుందాం

**– ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు – పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత – మన జల వనరులను మనమే పరిరక్షించుకుందాం – ముకుందరావు, రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి**



**విశాఖపట్నం ,జూన్ 1, మేజర్‌న్యూస్:** మన పర్యాటక ప్రాంతాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకుందాం అని కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ముకుందరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం విశాఖపట్నంలోని కైలాసగిరి కొండపై వి ఎం ఆర్ డి ఏ, సిఫా ట్రస్ట్, ఎస్ ఆర్ యు – జి వి ఎం సి, గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ల నేతృత్వంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు అన్నారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని ప్రకటించారు. మన జల వనరులను మనమే పరిరక్షించుకుందాం అని పిలుపునిచ్చారు. సిఫా ట్రస్ట్ సీఈవో డాక్టర్ శశి ప్రభ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి అన్నారు. వాటిని దృష్టిలో నీకు తీసుకొని మనమంతా పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. యువతను పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసేందుకు తమ గ్రీన్ అంబాసిడర్స్ కు నిరంతరంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో పదివేల మంది గ్రీన్ అంబాసిడర్స్ తో తాము విభిన్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ అధికారిని సుజాత శివాని, కైలాసగిరి హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, ఎస్ ఆర్ యు జీవీఎంసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ దాట్ల వివేక్ వర్మ, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం, గ్రీన్ వాలంటీర్ ఐ కృష్ణకుమారి, ఎస్ ఆర్ యు జీవీఎంసీ ప్రతినిధి మంగరాజు, గ్రీన్ అంబాసిడర్స్ సంస్థ ప్రతినిధులు పుష్ప, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డిపో పున ప్రారంభం

**– కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**



**ఆరిలోవ, జూన్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ , విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు ఆదివారం 13 వ వార్డు,లక్ష్మినగర్ లో గల 549 రేషన్ డిపో ను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ డిపోలు తెరిచి ఉంటాయి. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మళ్లీ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులు అందిస్తారు. 65 ఏళ్లు పైబడిన దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వదనే రేషన్ పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ టిడిపి అధ్యక్షులు పాత్ర కొండ ధర్మారావు , వార్డు కార్యదర్శి యల్లమిల్లి సురేష్ మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, జనసేన అధ్యక్షులు నీలి పైడి రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లని వరలక్ష్మి, అడ్డూరి రమణ పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**విశాఖపట్నం, జూన్ 1, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాల యంలోను, అన్ని జోనల్ కార్యాల యాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక వి భాగం, మొక్కల విభాగం, రెవి న్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియ పరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ తెలియచేశారు.

## రేషన్ పంపిణీలో పాల్గొన్న వీఎంఆర్డీఏ చైర్మన్



**విశాఖపట్నం, జూన్ 1, మేజర్ న్యూస్:** విశాఖలో ఉత్తర నియోజకవర్గం 24 వార్డ్ లో రేషన్ దుకాణం ప్రారభించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు , వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ , జనసేన ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులు ఇకపై తమ నివాసానికి సమీపంలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకొనే సౌలభ్యం కూటమి ప్రభుత్వం తీసుకువచ్చింది అని అన్నారు.సాంకేతిక మార్పులతో పాటు సరుకుల పంపిణీని సౌకర్యవంతంగా చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరుకుల పంపిణీకి ఏర్పాట్లు చేశామని చెప్పారు. సాంకేతిక సమస్య తలెత్తినా వారిని గంటల తరబడి కూర్చోబెట్టకుండా ఫొటో తీసుకుని సరుకులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.గతంలో ఎండీయూ వాహనాలను వీధి చివర్లో ఆపి కొంతసేపు సరుకులు ఇచ్చి కొంతమందికి రేషన్ ఇవ్వకుండా మాయం చేసిన పరిస్థితులు ఉన్నాయని, వీటిని నియంత్రించేందుకే ఎండీయూ వ్యవస్థను రద్దు ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.ప్రతినెలా 1 నుంచి 15లోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు.గతంలో రేషన్ వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదని, వీలున్న సమయంలో రేషన్ తెచ్చు కోవచ్చు అని తెలిపారు. సరుకులు లేవని ఏ ఒక్కరినీ తిప్పిపంపే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు.ఈ రేషన్ వాహనాల ద్వారా ప్రజాధనాన్ని గత ఐదేళ్లలో బుగ్గిపాలు చేసిన ఘనత వైసిపిదే అని అన్నారు.60 ఏళ్లు నిండిన వృద్ధులు, దివ్యాంగులైన 15.56 లక్షల కుటుంబాల వారికి ప్రతినెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిస్తామని చెప్పారు.ఆదివారం అయినా సరే సెలవు లేకుండా రేషన్ సరుకులు పంపిణీ ఉంటుంది పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ,24 వ వార్డు కార్పొరేటర్ పద్మ ,టీడీపీ వార్డ్ అధ్యక్షులు బాలకృష్ణ, జనసేన అధ్యక్షులు అడబాల లక్ష్మి, బిజెపి వార్డ్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారానే నిత్యవసర సరుకులు పంపిణీ: జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 1 మేజర్ న్యూస్:** రేషన్ షాపుల ద్వారానే ఇకపై నిత్యవసర సరుకులు పంపిణీ జరుగుతుందని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని గుమ్మలక్ష్మీపురం మరియు ఎల్విన్ పేట వద్ద పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ పథకాన్ని రేషన్ డిపోల వద్ద ఆదివారం ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులు అయిన గుమ్మలక్ష్మీపురం గ్రామీణ బ్యాంకు విధికి చెందిన పోరాట సరోజిని, బొత్తాడ చంద్రమ్మ, చింతల దాసరి పారమ్మ, మరియు ఎల్విన్ పేటకు చెందిన పోలం కాలనీ వాస్తవ్యులు మండల పద్మ, ఏనుగుల వెంకటేష్ వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, ఇన్చార్జి తాసిల్దార్ ఎన్. శేఖరం, తెదేపా నాయకులు చిన్న, విప్లవకుమార్, రాజేష్, రామారావు, దొరబాబు, రాజేష్, మన్మధ, సేల్స్ మేన్ లు సన్యాసిరావు, శ్రావణ్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టంగా ప్రజా పంపిణీ వ్యవస్థ : ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట, జూన్ 1, మేజర్ న్యూస్ :** గతప్రభుత్వ హయాలో ఎం డి యు వాహనాలు ఎక్కడో ఒక చోట పాయింట్ పెట్టి బియ్యం పంపిణీ చేసేవారని తద్వారా అదేవాహనాలో బ్లాక్ మార్కెట్ కు తరలి పోయే వన్న ఆరోపణలు కోకొల్లలు. ఐయితే కూటమి ప్రభుత్వం రేషన్ డిపోలు ద్వారా బియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టిందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1 ఆదివారం ఐయినప్పటి కీ రేషన్ డిపోలు ద్వారా బియ్యం పంపిణీ వ్యవస్థ ప్రారంభమయ్యిందన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని గోయిది గ్రామంలో రేషన్ డిపోద్వారా బియ్యం పంపిణీ చేశారు. ఐయితే కార్డుదారులు బియ్యం విడిపించి బ్లాక్ లో అమ్మినట్టు రుజువైతే రేషన్ కార్డు రద్దు అవుతుందని ఎమ్మెల్యే జయ కృష్ణ హెచ్చరించారు. అలాగే డి ఆర్ డి పోలుకు, జిసిసి కర్యాలయలకు వచ్చిన గిరిజనులను గౌరవించాలని జిసిసి మేనేజర్ డి కృష్ణ కు ఎమ్మెల్యే జయకృష్ణ సూచించారు. కార్యక్రమం లో ఐటీడిపి కోర్డినేటర్ హిమరిక పవన్, జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వ నాదంహిమరిక ప్రసాద్,జిసిసి చైర్మన్ రామారావు,, నిమ్మక చెంద్ర శేఖర్, ఎస్ సంతోష్ శ్రీకాంత్, ఊయక శ్రీను జనసేన నాయకులు కోటి, తదితర నాయకులు, జిసిసి వివిధ హెూదాలో ఉన్న అధికారులు పాల్గొన్నారు

## వృద్ధుడు అదృశ్యం



**సీతానగరం జూన్ 1 మేజర్ న్యూస్:** మండలంలో తామర ఖండి గ్రామానికి చెందిన మార్కొండ పట్నాయకుని పోలారావండి 60 వయసుగల వృద్ధుడు అదృశ్యం . ఎస్సై ఎం రాజేష్ తెలిపిన వివరాలు ప్రకారం ఇతను గత కొద్ది రోజులుగా మానసిక రోగంతో పెరాల్సిస్ పెరాలసిస్తోతో బాధపడుతున్నాడని శనివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇంటి వద్ద నుంచి ఇంటికి వెళ్లిపోయాడని కుమారుడైన సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అలాగే ఫోటోలో కనిపించిన వ్యక్తి ఎవరికైనా కనిపించిన యెడల తక్షణమే 9121109457 నెంబర్ కి తెలియపరచవలసిందిగా కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలు



**విశాఖ క్రైం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పోలీసు కానిస్టేబుల్ (సివిల్,ఎపిఎస్పీ) అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. పోలీసు కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలను పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో 27 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతం గా నిర్వహించారు.మొత్తం 12,491 మంది అభ్యర్థులకు 11,338 మంది అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా నగర ఇంచార్జి పోలీసు కమీషనర్ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి తో పాటు డి.సి.పి-1,2 అజితా వేజెండ్ల,డి.మేరి ప్రశాంతి,డి.సి.పి(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్ పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి మెయిన్స్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు.

## 96వ వార్డులో రేషన్ దుకాణాలను ప్రారంభించిన మేయర్



**విశాఖపట్నం, జూన్ 1, మేజర్ న్యూస్:** జూన్ 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా చౌక దుకాణాల ద్వారా రేషన్ లను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఆదివారం ఆయన పెందుర్తి పరిధిలోని 96 వ వార్డులో 100వ రేషన్ డిపో ను ప్రారంభించి ఆ పరిధిలో నివసిస్తున్న సంతోషమ్మ అనే 65 సంవత్సరాల వృద్ధురాలకు తన ఇంటి వద్దకే వెళ్లి 25 కేజీల రేషన్ బియ్యాన్ని, చక్కెరను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రతి ఇంటికి రేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటికీ రేషన్ తరలించే వాహనాలను ఊరి చివర ఆపి రేషన్ పంపిణీ చేసే వారని, వాహనం ద్వారా వెళ్లే బియ్యం కొద్ది మందికి మాత్రమే అందేవని, తర్వాత ఆ వాహనం ఆ ప్రాంతానికి వచ్చేది కాదని ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడే వారని తెలిపారు. వాహన దారులే అధిక ధరలకు బియ్యాన్ని అక్రమంగా అమ్మేసేవారని అన్నారు.రేషన్ తరలించే వాహనాలకు అధిక సొమ్ము హెచ్చించాల్సి వస్తున్నందున ఆ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దుచేసి మరలా రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసేందుకు నేడు శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ దుకాణాలలో ప్రతీ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రతిరోజు చౌక డిపోల ద్వారా రేషన్ సరుకులను ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యవస్థ వలన ప్రజలు ఏ సమయములోనైనా తమ రేషన్ బియ్యాన్ని తీసుకువచ్చేందుకు వీలుంటుంది అన్నారు. పక్కనే ఉన్న మరో చౌక డిపోను సందర్శించి అక్కడ రేషన్ బియ్యం పంపిణీ చేయు విధానాన్ని, తూనికలను పరిశీలించారు. కొంత సమయం టెక్నికల్ ప్రాబ్లం వలన సర్వర్ ఆగిపోయిందని వెంటనే జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు ఫోన్ చేసి తెలియపరచగా ఆ సమస్యను గంట వ్యవధిలో పరిష్కరించడం అయిందని తెలిపారు. వృద్ధులు ,దివ్యాంగులకు ప్రతినెల 5వ తేదీ లోపల ఇంటి వద్దకే రేషన్ బియ్యాన్ని అందించడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ మురళి, ఆర్ఐ కోటేశ్వరరావు, డీలర్ సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**కురుపాం, జూన్ 1, మేజర్ న్యూస్:** కురుపాం నియోజక వర్గంలో కురుపాం మండల కేంద్రంలో నిత్యావసర సరుకుల ప్రజా పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. గత ప్రభుత్వంలో వాహనాలు ద్వారా ఇంటింటికీ నిత్యావసర వస్తువులు పంపిణీ సక్రమంగా జరగ లేదని. ప్రజలు పిర్యాదు మేరకు. పాత విధానం అంటే జీసీసీ డిపో ద్వారా డీలర్లు ద్వారా కూటమి ప్రభుత్వం నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది అని. అదే విధంగా వృద్ధులకు ఇంటికి వద్దకే పంపిణీ చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. నిత్యవసర సరుకులు పంపిణీ ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటలు వరకు సేల్స్ మెన్ లు డీలర్లు పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎమ్మార్వో రెవెన్యూ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ కొండయ్య కోలా రంజిత్ కుమార్ శ్రీరామ్మూర్తి కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దోమల నిర్మూలనతో
# మలేరియా నివారణ



**పార్వతీపురం ,జూన్1, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశాల మేరకు మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆదివారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య సిబ్బందితో కలిసి మలేరియా నివారణకు సంబంధించిన నినాదాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ దోమల నిర్మూలనతో మలేరియా నివారించవచ్చని వీటిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి మన అందరిలో మార్పుతో అది సాధ్యమని పేర్కొన్నారు.ప్రతీ ఒక్కరూ డ్రైడే పాటించాలని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. తద్వారా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి సారించాలని మారుమూల,గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో జ్వర లక్షణాలు సత్వరమే గుర్తించి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించాలన్నారు. సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జూన్1నుండి నెలాఖరు వరకు మలేరియా మాసోత్సవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరానికి గాను జిలాల్లో 915 ప్రభావిత గ్రామాల్లో దోమల నివారణకు స్ప్రేయింగ్ (ఐఆర్ఎస్) చేపడుతున్నామని ఇప్పటివరకు 465 గ్రామాల్లో పూర్తయ్యాయని అన్నారు. కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, సూపర్వైజర్ పుష్ప, వైద్య సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని యువకుడు మృతి



**సీతానగరం జూన్ 1 మేజర్ న్యూస్:** మండలంలో గుచ్చిమి జోగంపేట రైల్వే ట్రాక్ మధ్యలో పట్టాలు దాటుతన్న మరిపి అప్పలనాయుడు(33) గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసు అందించిన వివరాలు ప్రకారం గుచ్చిమి గ్రామానికి చెందిన అప్పలనాయుడు ఆదివారం నాడు ఉదయం తన ఇంట్లో నుండి తోటకి వెళ్లే సమయంలో రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తుతెలియని రైలు ఢీకొని మృతి చెందినట్లు . ట్రాక్ పక్కన పడివున్న మృత దేహం నీ గమనించిన రైల్వే కి మాన్ ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే హెడ్ కానిస్టేబుల్ రత్నకుమార్ తెలి పారు. శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని పార్వతిపురం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది.

## బంగారమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ చంద్ర



**పార్వతీపురం, మే 1, మేజర్ న్యూస్ :** పార్వతీపురం బంగారమ్మ కాలనీలో టిడిపి నాయకులు,కార్యకర్తలుతో కలిసి బంగారమ్మ తల్లి అమ్మవారును దర్శించుకుని పండుగలు ప్రశాంతంగా జరగాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రార్థించారు. అలాగే కమిటీ సభ్యులతో మాట్లాడి ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని సూచించారు అనంతరం బంగారమ్మకాలనీలో అమ్మవారు పాలజంగిడిని తలపై పెట్టుకొని కాసేపు మోసి భక్తులను ప్రోత్సహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రైతులు ఆధునిక పద్ధతులను అవలంబించాలి



**సీతానగరం జూన్ 1 మేజర్ న్యూస్:** రైతులు ఆధునిక పద్ధతులు అవలింభించాలని ఐసిఎఆర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు , ఎక్స్టెన్షన్ శాస్త్రవేత్త అనంత్ విహారి అన్నారు. మండలంలోని కె.వెంకటాపురం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం రాస్తా కుంటుబాయి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వ్యవసాయం చేసే ప్రతి ఒక్క రైతు ఆధునిక పద్ధతులు అవలంబించి వ్యవసాయం చేసినట్లయితే మంచి లాభాలు పొందుతారని తద్వారా దేశం కూడా ప్రగతి పథంలో నడవ డానికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.అదే విధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ సహాయ సంచాలకులు వారు మాట్లాడుతూ ఖరీఫ్ ముందస్తు విత్తన ప్రణాళికను గూర్చి తెలియచేస్తూ నవధాన్య సాగు కోసం , కట్టెలు, జీలుగలు సాగు కోసం వివరించారు .అలాగే కౌలు రైతు కార్డులు ,ఎరువులు యాజమాన్యం మరియు పంటల బీమా గూర్చి తెలియచేశారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను, నూతన వంగడాలను అవలంబిస్తూ ఒకే పంట విధానం కాకుండా అంతర పంటల వ్యవస్థను ఏర్పరచుకొని సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. శాస్త్రవేత్త డాక్టర్ అనంత్ మాట్లాడుతూ పశుసంపదను కూడా ఆధునిక పద్ధతుల వైపు మల్లాలని బ్లాక్ బెంగాల్ మేకలను పెంపకం ద్వారా అధిక ఆదాయాన్ని పొందుతారని ఈ విధానాన్ని కూడా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేష్, ఏఓ అవినాష్ ఐసిఎఆర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అనంత్ విహారి, ఏఈఓ పి. లక్ష్మణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.యశ్వంత్, గ్రామ పెద్దలు ,రైతులు పాల్గొన్నారు.

## తోటపల్లి ఆలయ అభివృద్ధికి సిమెంట్ సాయం



**గరుగుబిల్లి, జూన్ 1, మేజర్ న్యూస్:** పవిత్ర నాగావళి నది ఒడ్డున వేం చేసియున్న, ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు నిమిత్తం తోటపల్లి ప్రాజెక్టులో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న బొంగు గోవిందరావు,పద్మావతి దంపతులు 500 సిమెంట్ బస్తాలను అందజేశా రని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు తెలిపారు.ఈ మేరకు బొంగు గోవిందరావు తన తల్లిదండ్రులు బొంగు అప్పలనాయు డు,రాములమ్మ జ్ఞాపకార్థం తోటపల్లి ఆలయ అభివృద్ధి పనులు నిమిత్తం అయిదు వందల సిమెంట్ బస్తాలను అందజేశారని పేర్కొన్నారు.దాత బొంగు గోవిందరావు దంపతులు అందజేసిన సిమెంట్ బస్తాలతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నామని డాక్టర్ పారినాయుడు పేర్కొన్నారు. దాతల సహకారంతో తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

## వేసవి శిక్షణా శిబిరంలో విద్యార్థులకు ఆటలు పోటీలు



**గరుగుబిల్లి, జూన్ 1, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతోంది.ఈమేరకు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యా ర్థులకు ఆదివారం క్రీడా పోటీలను నిర్వహించారు.అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథా లయ శాఖ సంచాలకులు ఎ కృష్ణ మోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## గ్రామదేవత పండగలో
# మౌలిక వసతులు కల్పించాలి



**పార్వతీపురం, మే 1, మేజర్ న్యూస్ :** పార్వతీపురం గ్రామ దేవతలు శ్రీశ్రీశ్రీ ఇప్పలపోలమ్మ, శ్రీశ్రీశ్రీ ఎర్ర కంచమ్మ, శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లుల గ్రామ దేవత పండగ సందర్భంగా సంబంధిత శాఖాధికారులు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, ఓ బి సి నియోజకవర్గం చైర్మన్ సిరిసిపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గ ఇన్చార్జి గేదెల రామకృష్ణ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం గ్రామ దేవతల పండుగ సందర్భంగా అధికంగా అతిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించే విషయంలో అధికారులు జాగ్రత్తలు వహించాలన్నారు. ముఖ్యంగా వేసవి ఎండలు ఠారెత్తిస్తున్న నేపథ్యంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలన్నారు. అలాగే తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఎందుకంటే పార్వతీపురం మున్సిపాలిటీలో వారానికి, పది రోజులకు ఒకసారి కుళాయిలు వచ్చే పరిస్థితి ఉందన్నారు. కాబట్టి పండగ రోజుల్లో నీటి సమస్య లేకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అధికంగా ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున పట్టణంలో పారిశుధ్య సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి అదనపు సిబ్బంది, యంత్రాలతో పారిశుధ్య సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎందుకంటే ప్రస్తుతం రాగాల సీజన్ కావడంతో అపారశుధ్యం నెలకొంటే రోగాలు చేరే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వీధి కాలువల్లో మురుగు నిలవ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. దోమల నివారణ చర్యలు కూడా తీసుకోవాలన్నారు. అలాగే పండగ రోజుల్లో రద్దీ అధికంగా ఉన్నందున దొంగలు అలికిడి చేసే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రజలకు దొంగ భయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పండగ రోజుల్లో ఆకతాయుల ఆగడాలు, రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇటీవల సాలూరు గ్రామదేవత పండగలో వైఫల్యాన్ని అధికారులు గుర్తు చేసుకోవాలన్నారు. అటువంటి వైఫల్యం పార్వతీపురం గ్రామదేవతల పండగలో జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

## పచ్చిరొట్ట ఎరువులు అందక రైతుల ఇక్కట్లు: రమణమూర్తి



**సీతానగరం జూన్ 1 మేజర్ న్యూస్:** సకాలంలో పచ్చిరొట్ట ఎరువులు కట్టి జనుము, జీలుగులు, పిల్లి పెసర సరఫరా చేయలేని వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరితో రైతుల ఆందోళన పడుతున్నారని ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు రెడ్డి రమణమూర్తి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ. గత సంవత్సరం ఎకరాఒక్కంటికి 8కేజీ ధర పై ఈ సంవత్సరం అదనంగా 200 రూపాయలు ముందుగానే కట్టించు కున్నారని, అయినా సకాలంలో పంపిణీ చేయలేదని, మండల వ్యవసాయ అధికారి నీ గత 20 రోజులు క్రితము పచ్చిరొట్ట ఎరువులు కావలసిన రైతులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పత్రికా ప్రకటన ఇచ్చారు కానీ పూర్తిస్థాయిలో రైతులకు అందలేదని, ఏదో అరకొర ఒకరిద్దరూ రైతులకు పంపిణీ చేసి మమ అనిపించుకున్నారని, రైతులు భూములను చదును చేసి సిద్ధంగా ఉంచుకున్నారని, అందుకు ప్రకృతి కూడా అనుకూలించి వర్షాలు పడి సహకరించింది కానీ అధికారులు కనికరం చూపట్లేదని కావున ఇప్పటికైనా రైతులందరికి పచ్చిరొట్ట విత్తనాలు అందించి ఆదుకోవాలని కోరారు.

## గుమ్మడివరం గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే విజయచంద్ర






**సీతానగరం, జూన్ 1, మేజర్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, గుమ్మడివరం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర స్పష్టం చేశారు. మండలం గుమ్మడివరంలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయచంద్రకు గ్రామస్తులు భాజ భజంత్రీలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బోనెల జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలో వీధి వీధిలోను తిరిగి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తుల ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గుమ్మడివరం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా గ్రామానికి రోడ్డు తాగునీటి వసతి తదితర సమస్యలు పరిష్కారానికి కృత నిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. గ్రామస్తులందరూ ఆలోచించుకొని గ్రామానికి అవసరమైన బీటీ రోడ్డుకు ప్రతిపాదనలిస్తే వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజన్నదొర జన్మదిన వేడుకలు



**మక్కువ, జూన్ 1, (మేజర్ న్యూస్ ):** మాజీ డిప్యూటీ సీఎం , మాజీ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మన్యం పులి పీడిక రాజన్నదొర కు , మక్కువ మండల వైసీపీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి పీడిక రాజన్న దొర జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు మక్కువ వైసిపి మండల పార్టీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు ఆధ్వర్యంలో జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావులతో సహా మండల వైసీపీ నాయకులు , ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ అభిమానులు రాజన్న స్వగృహానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## రేషన్ పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, జూన్ 1 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రేషన్ పంపిణీ కార్యక్రమం చౌక ధరల దుకాణం నుండి పంపిణీని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదివారం ప్రారంభించారు. పార్వతీపురం మండలం వెంకంపేట, బంగారమ్మ కాలనీ లో జరిగిన కార్యక్రమంలో ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, తమకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపు నుండైనా రేషన్ తీసుకోవచ్చన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటికే రేషన్ సరుకులు పంపిణీ చేయడానికోసం ఎం డి యు వాహనాల పథకం తీసుకువచ్చారని అన్నారు. "కానీ ఇది సరైన రీతిలో పనిచేయలేదు. వాహనాలు నెలలో కొద్దిరోజులే తిరిగాయి. ఒకే చోట నిలిపి సరుకులు ఇచ్చారు" అన్నారు. వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో ఉన్నవారికి చాలా ఇబ్బంది అయ్యిందన్నారు. ఈ పరిస్థితిని పరిశీలించిన కూటమి ప్రభుత్వం ౦ పౌరుల సౌకర్యం కోసం ౦ మళ్లీ పాత విధానాన్ని ప్రారంభించిందని ఆమె చెప్పారు. ఇప్పుడు ప్రతి కుటుంబం తాము నచ్చిన సమయానికి, తమకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపు నుండైనా రేషన్ తీసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు. 65 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంట్లోనే రేషన్ సరుకులు పొందేలా ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో రాబోయే రోజుల్లో ఇతర నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులోకి తీసుకురానున్నారని ఆమె తెలిపారు. దీనివల్ల డీలర్ల ఆదాయం పెరిగి వ్యవస్థ బలోపేతం అవుతుందని వివరించారు. ఎండియు వాహనాలపై ఉన్న లోన్లు ప్రభుత్వమే చెల్లించి, ఆ వాహనాలను లబ్దిదారులకు ఇస్తున్నారని చెప్పారు. వాళ్లు వాటిని తమ ఉపాధి కోసం ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ మార్పులు ప్రజలకోసం, వారి సౌకర్యం కోసమే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్థానిక అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయక్రిష్ణ



**పాలకొండ, మే 1, మేజర్ న్యూస్ :** మండలంలో గోపాలపురం గ్రామంలో రేషన్ షాప్ ప్రారంభోత్సవంలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నేన అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ వాకముడి అనిల్,గోపాలపురం సర్పంచ్ జగదీష్, గంట సంతోష్,జాడ శ్రీధర్,వరహాల నాయుడు,శ్రీహరి, దుర్గారావు, వెంకటరమణ(పెద్ద బాబు),ప్రశాంత్, లెంక అప్పలనాయుడు,జానీ మరియు పాలకొండ మండల వివిధ హెూదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ మాఫియాకు అడ్డుకట్ట



**సీతానగరం జూన్ 1 మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో జరిగిన రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఎన్డిఏ ప్రభుత్వం పౌర సరఫరాల వస్తువులు పంపిణీలో మార్పులు చేసిందని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర స్పష్టం చేశారు. మండలం మరిపివలస గ్రామంలో రేషన్ డిపోలను ప్రారంభించి కార్డు హెూల్డర్లకు సరుకులను పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎం డి ఏ వాహనాల పథకాన్ని తీసుకొచ్చి రేషన్ సరుకులను పేదలకు పంపిణీ చేయకుండా దారిమల్లించి వేలాది కోట్ల రూపాయలు కొల్లగొట్టారని విమర్శించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించి ప్రజలకు నాణ్యమైన సరుకులు వారికి కావలసిన సమయంలో పంపిణీ చేయాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని పునర్వ్యవస్థీకరించారని తెలిపారు. రేషన్ డిపోలు వద్ద ప్రజలకు అనుకూలమైన సమయంలో ప్రతి నెల ఒకటి నుండి 15 తేదీలలో సరుకులు తీసుకువచ్చని వెల్లడించారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటివద్దె సరుకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు బియ్యం అవసరం లేని వారికి నగదు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సంక్షేమ పథకాలు నిజాయితీగా అందించడమే కూటమి ప్రభుత్వం లక్షమని ఎమ్మెల్యే విజయచంద్ర స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిటి ఉమామహేశ్వరరావు తో పాటు పలువురు అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## రేషన్ పంపిణీ ప్రారంభించిన
# ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు



**గరుగుబిల్లి, జూన్ 1, మేజర్ న్యూస్:** పటిష్టంగా ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేయాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రకటించిన రేషన్ పంపిణీ కార్యక్రమములో భాగముగా చౌక ధరల దుకాణము నుండి పంపి ణీని అరుకు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మరి యు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తి బాబు)ఆదివారం ప్రారంభించారు. ఈమేరకు మండల పరిధిలోని చిలకాం, తదితర గ్రామాల్లోని చౌక ధరల దుకాణాలు ద్వారా రేషన్ పంపిణీని ప్రారంభించారు.అనంత రం ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ రేషన్ కార్డులు విని యోగదారులు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అదేవిధంగా తమకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపునుండైనా రేషన్ సరుకులు తీసుకోవచ్చని పేర్కొన్నారు.అదే విధంగా రేషన్ కార్డులు వినియోగ దారులు తమకు అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులను చౌక ధరల దుకాణాలు వద్ద తీసుకోవ చ్చని పేర్కొన్నారు.దివ్యాంగులు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈసౌకర్యాన్ని రేషన్ కార్డు ల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ సరుకు లను ఇకపై చౌక ధరల దుకాణాలు వద్ద పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు.

## 15 రోజుల పాటు దుకాణాల్లో రేషన్ పంపిణీ



**బాడంగి, జూన్ 1, మేజర్ న్యూస్:** పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం ప్రకారం, రేషన్ సరఫరా వ్యవస్థను తిరిగి 15 రోజుల పాటు పాత పద్ధతిలో కొనసాగించనున్నారు అని టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు అన్నారు ఆదివారం ఆయన వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం తో కలిసి మండలంలోని పిన్నవలస రామచంద్రపురం గ్రామ రేషన్ డిపోల్లో లబ్ధిదారులకు రేషను పంపిణీ కార్యక్రమమును ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వాహనాలు ద్వారా రేషన్ పంపిణీ చేసిందని దీనివలన రేషన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందా అని ప్రజలంతా ఎదురు చూసే వారు అని దీనివలన సమయం వృధా అయ్యేదని వారు చేయవలసిన పనులు వాయిదా వేసుకునే వారు అని ప్రజా ప్రభుత్వమైనా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని గమనించి మరలా తాత్కాలికంగా పాత విధానంలో 15 రోజుల పాటు రేషన్ పంపిణీ కొనసాగింపు అమలు చేసిందని అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇంటింటికి రేషన్ డీలర్ వెళ్లి రేషన్ పంపిణీ చేస్తారని ఈ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గమనార్హం అన్నారు "ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. తాత్కాలిక ఉపశమనం కాదు, దీర్ఘకాలిక పరిష్కారాలే అవసరం అని ప్రభుత్వం గుర్తించి చేస్తున్న మంచి పనులు కు మద్దతుగా మనమంతా ఎల్లప్పుడూ నిలవాలని వారు పిలుపునిచ్చారు రేషన్ సరుకులు అక్రమ రవాణా నివారణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని వారన్నారు

## రెల్లివలస ఉన్నత పాఠశాలను జిల్లాలోని ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దడం లక్ష్యం

### ప్రధానోపాధ్యాయుడు శంకర్రావు



**పూసపాటిరేగ, జూన్ 1, మేజర్ న్యూస్:** చరిత్ర కలిగిన రెల్లివలస ఉన్నత పాఠశాలను జిల్లాలోనే ఆదర్శ ఉత్తమ ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయులు బలివాడ అప్పారావు స్పష్టం చేశారు. మండలంలోని రెల్లివలస చెప్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బలివాడ శంకర్రావు ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించిన శంకర్రావుకు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులతో పాటు జిల్లా నలుమూలల ఉన్న ఉపాధ్యాయులు బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలను స్వీకరించిన శంకర్రావు మాట్లాడుతూ చరిత్ర కలిగిన రి రెల్లివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు శక్తివంతం లేకుండా పని చేయనున్నట్లు శంకర్రావు స్పష్టం చేశారు . అంతకుముందు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ శంకర్రావు గుంకలాం, పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో అందించిన సేవలను కొనియాడారు. తాజాగా బాధ్యతలు స్వీకరించిన రిల్లివలస జడ్పీ ఉన్నత పాఠశాలను కూడా అన్ని విధాల అభివృద్ధి చేస్తారన్న ఆశాభావాన్ని పలు ఉపాధ్యాయులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల శంకర నాయుడు, పలువురు ఉపాధ్యాయులు నాయకులు, పాల్గొన్నారు.

## నేటి నుండి డి.ఆర్. డిపోల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీకి చర్యలు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 1 మేజర్ న్యూస్:** మండలంలో నేటి నుండే గిరిజన సహకార సంస్థ డియర్ డిపోలలలో నిత్యవసర సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నామని మండల తాసిల్దార్ ఎన్.శేఖరం తెలిపారు. మండలంలో ఉన్న అన్ని డి. ఆర్ డిపోలను పరిశీలించి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 20వ తేదీ వరకు నిత్యవసర సరుకులను పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ మేరకు సంబంధిత లబ్ధిదారులు దగ్గరలో ఉన్న గిరిజన సహకార సంస్థకు చెందిన డి.ఆర్ డిపోలకు వెళ్లి నిత్యవసర సరుకులను తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం మండల కేంద్రంలో ఉన్న డిఆర్ డిపోను పరిశీలించీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట జిసిసి మేనేజర్ ఎస్. రాము, వీఆర్వో భాస్కరరావు, సేల్స్ మాన్ సన్యాసిరావు పాల్గొన్నారు.

## నూతన ప్రధాన ఉపాధ్యాయులుగా గోపాలనాయుడు



**రామ భద్రపురం, జూన్ 1, మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయులుగా వంగపండు గోపాలనాయుడు ఈరోజు విధులు లో చేరారు. వీరు సీతానగం హైస్కూల్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ప్రధానోపాధ్యాయులు కె కామేశ్వర రావు బదిలీపై మార్కొండ పుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్ళారు.గోపాల నాయుడు మాట్లాడుతూ రామభద్రపురం ఉన్నత పాఠశాలను చక్కగా తీర్చిదిద్దడానికి నా వంతు కృషి చేస్తానని అందుకు అందరు ఉపాధ్యాయులు నాకు సహకరిస్తారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన విధులను పాటిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని, ఇందుకు గ్రామ పెద్దలు, పాఠశాల కమిటీ, తల్లిదండ్రుల సహకారం కూడా తీసుకుంటానని తెలిపారు. అందరూ సహకరిస్తేనే పాఠశాల విజయవంతం అవుతుందని వారు ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రెటరీ ఆర్.ప్రభాకరరావు, కె. దాలి నాయుడుఎం. మురళీధర్ రావు, ఎం.శశి భూషణరావు, రఘు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో సంక్షేమ పథకాలకు తూట్లు: గౌరు



**బాడంగి, జూన్ 1, మేజర్ న్యూస్:** మండలంలోని డొంకిని వలస సచివాలయం సిబ్బంది మరియు వీఆర్వో నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని దీనివలన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదని ఎంపిటిసి పాలవలస గౌరు ఆరోపించారు ఆదివారం ఓ సందర్భంలో ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ భూములకు సంబంధించిన వన్ బి మ్యూటేషన్ కావాలంటే డబ్బులు ఇస్తేనే వీఆర్వో పనిచేస్తున్నారని లేకపోతే లేదని ఆయన ఆరోపించారు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదల కోసం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడానికి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ఆహ్వానించిందని వీటికోసం ఎరుకుల పాకలు గ్రామానికి చెందిన గిరిజనులు సచివాలయం సిబ్బందిని వీఆర్వో ను గ్రామస్తులు పలు మార్లు సంప్రదించగా కనీసం ఏ ఒక్కరు కూడా కనీసం స్పందించలేదని ఆయన విమర్శించారు గిరిజనులకు న్యాయం చేయలేని ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రేషన్ పంపిణీలో కొత్త అధ్యాయంతో లబ్ధిదారులకు ఎంతో మేలు



**బాడంగి, జూన్ 1 (మేజర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం పాత పద్ధతిలోనే మరలా కొత్త అధ్యాయంతో రేషన్ షాపుల ద్వారానే పారదర్శకంగా నిత్యావసర సరుకుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన లక్ష్మీపురం మరియు గజరాయిని వలస రేషన్ షాపుల్లో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు డీలర్లే రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రభుత్వం లబ్ధిదారులకు మరింత సౌకర్యంగా ఉండేలా సమీపంలోని ఏ రేషన్ దుకాణం నుండైనా సరుకులు తీసుకునే అవకాశాన్ని కల్పించిం దన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటిసి గౌరు కోరారు. ఈ విధానం ద్వారా సరుకుల పంపిణీలో పారదర్శకత నెలకొని, లబ్ధిదారులకు ఏ విధంగానూ ఇబ్బంది కలగకుండా చూడడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

## తెర్లాంలో అట్టహాసంగా రేషన్ పంపిణీ ప్రారంభం



**తెర్లాం జూన్ 1 ( మేజర్ న్యూస్):** ఎట్టకేలకు రేషన్ డిపో డీలర్లకు రేషన్ పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదివారం తేర్లంలో రేషన్ పంపిణీ అటహాసంగా ప్రారంభమైంది . తెర్లాం మండల కేంద్రంలో తాసిల్దార్ జి హేమంత్ కుమార్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు నర్సిపల్లి వెంకట నాయుడు నర్సిపల్లి వెంకటేశ్వరరావు పలువురు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రేషన్ పంపిణీకి శ్రీకారం చుట్టారు. మొత్తం 58 రేషన్ డిపో పరిధిలో గల గ్రామాల్లో సంబంధిత డీలర్ల చేత రేషన్ సరుకులను వినియోగదారులకు సక్రమంగా అందించే రీతిలో అధికారులు చర్యలు తీసుకున్నారు. మొదటి రోజు సర్వర్లు పనిచేయక పోవడంతో కొన్నిచోట్ల డీలర్లు ఈ పాస్ మిషన్ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం పథకాన్ని ప్రజల సద్విని చేసుకోవాలని ప్రజా ప్రతినిధులు అధికారులు పిలుపునిచ్చారు మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న రీతిలో రేషన్ పంపిణీకి చర్యలు తీసుకోవడం పట్ల అటు డీలర్లు ఇటు వినియోగదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## అమరావతిలో ఏపిటిఎఫ్ భవన నిర్మాణానికి రూ.10వేల విరాళం



**లక్కవరపుకోట, జూన్ 1 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ యూనియన్ భవన నిర్మాణం అమరావతిలో నిర్మిస్తున్నారు ఈ భవన నిర్మాణానికి తనవంతుగా 10000 రూపాయలను ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టాడు ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులైన గుమ్మడి శ్రీనివాసరావు విరాళాన్ని రాష్ట్ర నాయకులు ఏ సదా శివరావు, డి .ఈశ్వరరావు లకు ఆదివారం విజయనగరం లో అందజేసి నట్లు తెలిపారు . ఈ సందర్భంగా యూనియన్ నాయకులతో ఆయన మాట్లాడుతూ టీచర్స్ బదిలీల కౌన్సిలింగ్ లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యంగా జూనియర్ కూల్ అసిస్టెంట్లను లను బలవంతంగా ప్రైమరీ స్కూలు హెచ్ఎంలుగా వెళ్ళమనట భావ్యం కాదని అలాగే మరియు మిగులు గా తేల్చిన సెకండరీ గేడ్ట్ టీచర్స్ కు ప్లేసులు చూపించాలి అని కోరారు ఈ ఖాళీలను డీఈవో ఫుల్ లో ఉంచకుండా . చూడాలని ప్రభుత్వానికి ఏపీటీఎఫ్ తరుపున డిమాండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరహాలు శెట్టి, వేచలపు కొండమ్మ , అప్పలరాజు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 1, మేజర్ న్యూస్:** కురుపాం మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సింగోడి శ్రీనివాసరావు కొద్ది రోజుల క్రితం బైక్ ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం వారి ఇంటికి వెళ్లి శ్రీనివాసరావుని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట కురుపాం మండల నాయకులు కె.వి కొండయ్య, రంజిత్ కుమార్ ఉన్నారు.

## 4న వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలి: శంబంగి



**బొబ్బిలి, జూన్ 01: మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లో విఫలం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ఆరోపించారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వాన్ని నిరసిస్తూ బొబ్బిలి నియోజకవర్గం లో జూన్ 4 వ తేదీన చేపట్టనున్న వెన్నుపోటు దినాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, జిల్లా నియోజకవర్గ అనుబంధ విభాగ కమిటీ సభ్యులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం బొబ్బిలి పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్లను వైసీపీ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. జూన్ 4వ తేదీన ఉదయం 9 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వెన్నుపోటు దినం ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలియజేశారు. చంద్రబాబు తప్పుడు ప్రచారాలతో తప్పుడు హామీలతో ప్రజలను వెన్నుపోటు పొడిచిన సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ర్యాలీలో నాయకులు కార్యకర్తలు ప్రజలు వైసీపీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పతివాడ సత్యనారాయణ, నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు,రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ, అనుబంధ విభాగ కమిటీల సభ్యులు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, వైష్ ఎంపీపీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



**రామభద్రపురం, జూన్ 1 మేజర్ న్యూస్:** స్థానిక టీబీఆర్ థియేటర్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ తీవ్రంగా గాయపడింది. రామభద్రపురం నుంచి బొబ్బిలి ద్విచక్ర వాహనం పై వెనుక కూర్చున్న మహిళ చీర బైక్ చక్రంలోకి వెళ్లి పోవడంతో ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో ఆమె రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా అలజంగి జన్మదిన వేడుకలు



**సీతానగరం/పార్వతీపురం జూన్ 1 మేజర్ న్యూస్:** నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శఅలజంగి జోగారావు జన్మదినం పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో పార్వతీపురం పురపాలక సంఘం మరియు మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమక్షంలో జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ అధ్యక్షతన పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకులు ఆలజంగి జోగారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని తమ ప్రజా నాయకులు జోగారావు దీర్ఘాయస్సుతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆయన నాయకత్వాన పార్వతీపురం నియోజకవర్గంలో వైసిపి పార్టీ మరింత బలపడేందుకు తామంతా కలసికట్టుగా పనిచేయడం జరుగుతుంది అని, అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు నిర్దేశంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటాం అని తెలుపుతూ ఘనంగా జననేత జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినవి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్పందించి కొన్ని అనివార్య కారణం రీత్యా తాను అందుబాటులో లేకపోయినప్పటికీ తనికు ప్రత్యక్షంగా, పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్క వైసీపీ శ్రేణులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్వతిపురం పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరామ నాయుడు, జడ్పిటిసి మామిడి బాబ్జి, ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీలు సిద్దా జగన్నాధం, బి రవికుమార్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు, జిల్లా పార్టీ కార్యదర్శులు, కన్వీనర్లు, పురపాలక సంఘం కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు, మూడు మండలాలు ప్రజా ప్రతినిదులు సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, నియోజకవర్గ మరియు రాష్ట్ర స్థాయి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై మాజీ సైనికులు హర్షం



**బొబ్బిలి,జూన్ 01: మేజర్ న్యూస్:** బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మరడ రాము నాయుడు ఆధ్వర్యంలో అధ్యక్షులు రేవళ్ల కిరణ్ కుమార్ సమక్షంలో ఆదివారం పాత కోటలో గల మాజీ సైనిక సంఘం కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమినాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సైనికుల సమస్యలపై చర్చించి ఇళ్ల స్థలాల గురించి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, కార్యవాహక కార్యదర్శి ఎస్ ఆర్ మోహన్ రావు, ట్రెజరర్ వి. ఎన్ శర్మ, సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమయిన రేషన్ డిపోలు



**రామ భద్రపురం, జూన్ 1, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం దృష్ట్యా పాత పద్ధతిలోనే రేషన్ దుకాణాలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం తో పాటు జూన్ నెల మొదటి రోజునుంచే సరకులు అందజేయాలని ఆదేశించడంతో మండలంలో అన్ని రేషన్ డిపోలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. మండల కేంద్రంలో డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కాపు రామారావు ఆధ్వర్యంలో ఆయన నిర్వహించే డిపోలో తహసిల్దార్ సులోచనారాణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయాల్లో రెండు పూటల నెలలో 15 రోజులు సరకులు పారదర్శకంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సరైన తూకం,నిర్దేశిత ధరలకు అందజేయాలని డిపోల వద్ద క్యూ ఆర్ స్కానర్ అతికించాలని ఆదేశించారు. పిర్యాదులు ఏమైనా ఉంటే ఆ స్కాన్ ద్వారా చేయవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,ప్రజలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్య పనులు



**లక్కవరపుకోట, జూన్ 1 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ బీసీ కాలనీలో ఆదివారం పంచాయతీ పారిశుద్ధ కార్మికులు ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు వర్షాకాలం కారణంగా కాలువల చుట్టూ చెత్తాచెదారం గడ్డి పిచ్చి మొక్కలు మొరగడంతో వాటిని తొలగించడంతో పాటు కాలవుల్లోని పూడికలను తీసివేశారు పంచాయతీ కార్యదర్శి జానకి స్వరూప ఆధ్వర్యంలో ఈ పనులు నిర్వహించారు తెలియజేశారు గ్రామ సర్పంచ్ ఆదేశాలతో ఈ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి తెలియజేశారు వర్షాకాలంలో వర్షపు నీరు కారణంగా చెత్తాచెదారం కాలువలో కొట్టుకు వచ్చి ఒక్కొక్క చోట ఆగిపోవడంతో మురుగునీరు బయటకు వచ్చే ప్రమాదం ఉందని దీని ద్వారా దోమలు ఈగలు పెరిగి అనారోగ్యం వచ్చే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పనులు చేపట్టినట్టు ఆమె తెలిపారు ప్రజలు కూడా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతగా ఉండాలని మీకు కేటాయించిన తొట్టిలోనే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేసి పంచాయతీకి సహకరించాలని అప్పుడే పంచాయతీలోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు

## నేటి నుంచి 29796 చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ: కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, జూన్ 1 మేజర్ న్యూస్:** నేటి నుంచి చౌక దుకాణాల ద్వారా డీలర్లే నేరుగా సరుకులు పంపిణీ చేస్తారని ఏస్ ఎమ్మెల్యే కాల్ లలిత్ కుమార్ అన్నారు రాష్ట్రంలోని 29 796 చౌక దుకాణాల్లోనేటి నుంచి నేరుగా ప్రజలు సరుకులు తీసుకోవచ్చని ఆమె అన్నారు ఆదివారం ఎల్కోట మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కృషితో రేషన్ డీలర్లు గత సంవత్సరము నుంచి గత ప్రభుత్వం లో వాహనదారులతోనే రేషన్ పంపిణీ చేయడం జరిగేదని ఆ వ్యవస్థ వల్ల ప్రజలు డీలర్లు చాలా ఇబ్బందులు పడుతుండడంతో ఈ నెల నుంచి రేషన్ డీలర్ల యొక్క తంబుతోనే బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని దీనివల్ల ప్రజలకు డీలర్లకు ఇబ్బందులు తొలిగినట్లు అవుతుందని అన్నారు ఈ సందర్భంగా ఎల్.కోట మండల కేంద్రంలో గల డిపో 1,2 లలో డీలర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు సమక్షంలో రేషన్ బియ్యం ఎమ్మెల్యే పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, తెలుగు యువత మండల పార్టీ అధ్యక్షులు శ్రీనాధ్ రాజేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు పుట్టా శ్రీను మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీతో లబ్ధిదారులకు ఎంతో మేలు: మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, జూన్ 1, మేజర్ న్యూస్:** రేషన్ డిపో దగ్గర సరుకులు పంపిణీ తో లబ్ధిదారులకు ఎంతో మేలు అని మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్ తెలిపారు.ఈ మేరకు ఆదివారం బొబ్బిలి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ డిపో దగ్గర పంపిణీ కార్యక్రమాన్ని కూటమి నాయకులు ప్రారంభించారు.ఈ మేరకు పట్టణం లోని దావాల వీధిలో గల రేషన్ డిపో దగ్గర మున్సిపల్ చైర్మన్ శరత్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాత పద్ధతిలోనే మరలా కొత్త అధ్యాయంతో రేషన్ షాపుల ద్వారానే పారదర్శకంగా నిత్యావసర సరుకుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని చెప్పారు. మండల తహశీల్దార్ ఎం శ్రీను ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు డీలర్లే రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రభుత్వం లబ్ధిదారులకు మరింత సౌకర్యంగా ఉండేలా సమీపంలోని ఏ రేషన్ దుకాణం నుండైనా సరుకులు తీసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విధానం ద్వారా సరుకుల పంపిణీలో పారదర్శకత నెలకొని, లబ్ధిదారులకు ఏ విధంగానూ ఇబ్బంది కలగకుండా చూడడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిఎస్ డిటి రెడ్డి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గంజాయి రవాణా నిర్మూలనకు చర్యలు: డీఎస్పీ భవ్యారెడ్డి



**రామభద్రపురం, జూన్ 1 మేజర్ న్యూస్:** ఒడిషా రాష్ట్రం నుంచి అక్రమంగా గంజాయి రవాణా నిర్మూళనకు గట్టి చర్యలు తీసుకుంటున్నామని బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఎనుబరువు వద్ద రిలైన్ రోడ్డును ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఒడిషా నుంచి ఎక్కువగా రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందడంతో ఈ రోడ్డులో మరో కొత్త చెకోపోస్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పాచిపెంట మండలం మాతుమూరు వద్దగానీ, హెచ్చి ఇన్ఫ్రా స్టెక్టర్ ఆఫీసు వద్దగానీ చెక్పోస్టు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ రెండు ప్రాంతాలను పరిశీలించారు. ఇప్పటికే రామభద్రపురం మండలం కొట్టక్కి వద్ద ఒక చెక్పోస్టు ఏర్పాటు చేశామని, దీని ద్వారా ఇటీవల కాలంగా గంజాయి అక్రమ రవాణాను నిరోధించామని తెలిపారు. హైవేపై ఎక్కువగా గంజాయి రవాణా జరుగుతున్నం దున ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఏదిఏమైనప్పటికీ ఈ ప్రాంతంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ కార్యక్రవ ఎంలో బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు, ఎస్ఐ నెలమల ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశ్రీ ఎన్టీఆర్ స్మారక అవార్డ్ అందుకోవడం గౌరవంగా ఉంది



**బొబ్బిలి, జూన్ 1, మేజర్ న్యూస్:** స్వర్గీయ పద్మశ్రీ ఎన్ టి అర్ 102 వ జయంతి ని పురస్కరించుకొని విజయవాడ సిద్దార్ధ ఆడిటోరియం లోప్రముఖ సాహిత్య సాంస్కృతిక సంస్థ ఎక్స రే ఆధ్వర్యంలో ఎన్ టి అర్ స్మారక పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నుల పండుగగా నిర్వహించిన ఈ అవార్డు కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు కారుణ్యఫౌండషన్ , రోటరీ సంస్థల చైర్మన్ ఉపాధ్యాయులు జె సి రాజుకు ప్రముఖ సినీ నటుడు, నటకిరీటి రాజేంద్రప్రసాద్, పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్, అవని గడ్డ శాసన సభ్యులు మండల బుద్ధ ప్రసాద్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా జె సి రాజును దుస్సాలువాతో సత్కరించి ,ఎన్ టి అర్ ప్రతిమను ,ప్రశంసా పత్రమును అందించి ఎన్ టి అర్ అవార్డ్ ను ప్రదానం చేశారు ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ మహనీయుడు ,విశ్వ విఖ్యాత నటనా సార్వభౌమ, సంచలన రాజకీయ నాయకుడు ,మాజీ ముఖ్యమంత్రి వర్యులు, పద్మశ్రీ డాక్టర్ ఎన్ టి అర్ పేరున అవార్డును అందుకోవడం గౌరవం , గర్వంగాను ఉన్నదని అన్నారు అలాగే అవార్డును ప్రముఖ సినీ నటులు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందుకోవడం చిరస్మరణీయమైన అనుభూతని మిగిల్చినదని అన్నారు . కార్యక్రమంలో ఎక్స రే అధ్యక్షులు కొల్లూరి, సిద్దార్థ కాలేజ్ ప్రధానాచార్యులు యెస్ పద్మ ప్రముఖ వైద్యులుడాక్టర్ వేణు గోపాల రెడ్డి, డాక్టర్ మనోజ్ కుమార్, కన్వీనర్ బ్రహ్మదేశం వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు గాడు పైడిరాజు కు సత్కారం



**భీమునిపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం, లక్ష్మీపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాడు పైడిరాజు మాస్టర్ పదవీవిరమణ సందర్భంగా లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో లక్ష్మీపురం శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభిందన సభలో ప్రధానోపాధ్యాయులు గాడు పైడిరాజు మాస్టర్ దంపతులను ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. తదుపరి లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుండి మజ్జివలస జంక్షన్ వరకు ప్రధానోపాధ్యయలు గాడు పైడిరాజు దంపతులను ప్రత్యేకముగా అలంకరించిన వాహనంలో లక్ష్మిపురం గ్రామ ప్రజలు,విద్యార్థులు తల్లిదండ్రులు భారీ ఊరేగింపుతో మేళతాలాలు, కొళాటం బానాసంచా,మధ్య పూలవర్షము కురిపిస్తూ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవముగా జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు, భీమిలి మండల పరిషత్ ఉపాధ్యక్షులు బోని బంగారు నాయుడు, సర్పంచ్ జగదీశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మొకర శంకర్రావు, భీమిలి ఎన్జీవోస్ అధ్యక్షులు కంటుబుక్త ముత్యాలరావు మాజీ సర్పంచ్ కరుబుక్త జోగినాయుడు మాజీ ఎంపిటిసి మొకర పైడినాయుడు మాజీ ఉప సర్పంచ్ బమ్మిడి బంగారు నాయుడు జనసేన పార్టీ మండల కార్యదర్శి డొకర వెంకటేష్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బషీర్, పూర్వ ప్రధానోపాధ్యాయులు పొట్నూరు మురళీమోహన్ రావు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రత్యేక అభినందనసభలో: ఆదివారం ఉదయం మహారాజు పేట జంక్షన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక అభినందన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ గాధె శ్రీనివాస్లు నాయుడు పాల్గొని మాట్లాడుతూ పైడిరాజు మాస్టారు 41 సంవత్సరముల ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘమైన సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘురామరాజు, భీమిలి ఎంపీపీ వాసరాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, భీమిలి ఎంఈఓ శివరాణి, లక్ష్మీపురం అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు, కుటుంబ సభ్యులు, భీమిలి మండల పరిధిలోగల ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొని ప్రధానోపాధ్యాయులు గాడు పైడిరాజు మాస్టారు దంపతులును ఘనంగా సత్కరించారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



**గాజువాక, జూన్ 1, మేజర్‌న్యూస్:** గోపాలపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన గాజువాక నియోజవర్గం 66వ వార్డుకు చెందిన మహిళా నాయకురాలు స్వర్ణపుడి రాంబాయి ని ఆదివారం 66వ వార్డు పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. టిడిపి మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ఆఫీస్ లో జరిగిన సత్కార కార్యక్రమంలో మహమ్మద్ రఫీ మాట్లాడుతూ స్వర్ణపుడి రాంబాయి తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు అన్ని కార్యక్రమాల్లో కష్టపడి పనిచేసి కార్యక్రమాలు విజయవంతం చేయడంలో తనదైన పాత్ర పోషించి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మన్ననలు పొందారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆమె సేవలు గుర్తించి గోపాలపట్నం వ్యవసాయ కమిటీ డైరెక్టర్ గా నియమించారన్నారు. జనసేన నాయకులు గంధం వెంకట రావు, వార్డ్ అధ్యక్షులు గోమాడ వాసు, మాజీ కౌన్సిలర్ లంక లత, వార్డు కోశాధికారి లక్ష్మణరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లి సాధు రావు, స్వర్ణపుడి సత్యనారాయణ, మహిళా నాయకురాలు ఆశ, తాడి వరలక్ష్మి, కోణారి లక్ష్మి, అప్పారావు, తారకేశ్వరరావు, అన్సర్ వల్లి, భాష, బుజ్జి, వంశి నాయుడు, బషీర్ మరియు తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్మంతా భీమిలి ప్రజలకు రుణపడి ఉంటా

### – టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూన్ 01, మేజర్‌న్యూస్:** నాకు జన్మనిచ్చింది తల్లిదండ్రులు అయితే సమాజంలో ఉన్నతమైన గుర్తింపుకు శ్రీకారం చుట్టింది మాత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భీమిలి పట్టణ ప్రజలేనని, ఈ జన్మంతా వారికి రుణపడి ఉంటానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు భావోద్వేగంతో అన్నారు. గంటా నూకరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని భీమిలి పార్టీ కార్యాలయంలో 3వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. శాలువాలు, గజమాల, ఫ్లవర్ బొకేలతో అభినందనలు తెలియజేసారు. 3వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసిన అనంతరం అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ పాతికేళ్ళ వయస్సులోనే టిడిపి నుండి భీమిలి కౌన్సిలర్ గా నాకు పార్టీ అవకాశం ఇచ్చిందని అన్నారు. నాటినుండి నేటి రాష్ట్ర కార్యదర్శి వరకు నా రాజకీయ జీవితం కొనసాగుతుందంటే దానికి కారణం మీరు చూపించిన అభిమానం, పార్టీ నాపై ఉంచిన నమ్మకం అని అన్నారు. భీమిలి శాసనసభ్యునిగా గంటా శ్రీనివాసరావు 2014 వ సంవత్సరంలో ఎన్నిక అయిన దగ్గర నుండి నేటి వరకు భీమిలి పట్టణ అధ్యక్షులుగా పనిచేసే అవకాశం నాకు వచ్చిందని అన్నారు. భీమిలి ప్రజలకు ఎంతో సేవ చేసుకొనే అవకాశం నాకు దక్కిందని అన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన మా ప్రియతమ నాయకులు గంటా శ్రీనివాసరావుకి నా ధన్యవాదములు అని అన్నారు. అదేవిధంగా నా జన్మదినం సందర్భంగా నాకు ఇంతటి మంచి కార్యక్రమాన్ని అందించిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనదికారులు మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు అని అన్నారు. ఇంతవరకు నాకు ఎంత అభిమానాన్ని అందించారో భవిష్యత్తులో కూడా మీయొక్క ఆధరాభిమానాలు అదేవిదంగా అందించాలని ఇంకా ఎక్కువ సేవ చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, చోడిపల్లి సాయి జయ శంకర్, కొక్కిరి అప్పన్న, గిడుతూరి శ్రీనివాసరావు, వాడమొదలు సత్యారావు, జలగడుగుల మురళి, వియ్యపు పోతురాజు, అప్పికొండ నూకరాజు, సంకురుభుక్త జోగారావు, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, రాజగిరి రమణ, కుప్పిల గురుమూర్తి, నొల్లి రమణ, అమర మహేష్, అల్లిపిల్లి సతీష్, వియ్యపు నాయుడు, కాసరపు ఎల్లాజీ, యానాపు శ్రీను, కొక్కిరి నూకరాజు, మట్టా దాసు, వూళ్ల దుర్గారావు, వరుణ బాబు, రాంబాయ్ రాధ, కందుల సుందర్ రావు, పోతిన సాయి, దండి వెంకటేష్, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, అప్పికొండ నర్సింగరావు, సన్యాసిరావు, మూగి రాజు, మట్టా కొండ, గండిబోయిన పోలిరాజు, శ్రీనివాసరావు మాస్టర్, దేవుళ్ళు, తిరుపతిరావు, చింతపల్లి చరణ్, దాసరి సత్యనారాయణ, పుక్కళ్ళ అమ్మోరు, శంకర్ రెడ్డి, మాధాబత్తుల సత్యన్నారాయణ, చింతపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలిటెక్నీక్ విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ ప్రారంభం

**భీమునిపట్నం, జూన్ 01, మేజర్‌న్యూస్:** 2025 వ సంవత్సరము పాలిటెక్నికల్ కోర్సులలో ప్రవేశం కొరకు ఆసక్తి కలిగిన విద్యార్థులకు ముఖ్య విజ్ఞప్తి. మీరు పదవ తరగతి నందు చదివిన సబ్జెక్టను పాలిటెక్నికల్ సబ్జెక్టులకు అనుసంధానిస్తూ మీ నైపుణ్యాలకు పదును పెట్టే బ్రిడ్జ్ కోర్స్ ఉచిత తరగతులు రెండు వారాలు పాటు అనగా తేది: 02.06.2025 నుండి తగరపువలస అవంతి ఇంజనీరింగ్ (పాలిటెక్నిక్) కళాశాలలో నిర్వహించబడును. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగపరుచుకోగలరు. ఈ తరగతులకు హాజరైన విద్యార్థులు ఎటువంటి ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం పరిసర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ఈ రెండు పారాలు పాటు ఉచిత బస్సు సౌకర్యం కలదు. మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9052045905, 98660 53399

## ప్రభుత్వ రేషన్ దుఃఖానాలు పునఃప్రారంభం



**గాజువాక, జూన్ 1, మేజర్‌న్యూస్:** గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో "ఎప్పుడు వస్తుందో – ఎక్కడ నిలుచుంటుందో తెలియని" వాహనాల విధానం పేద ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. కార్డుదారులు రేషన్ కోసం రోడ్ల మీద వేచి ఉండాల్సిన, తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది. చాలామంది రేషన్‌ను తీసుకునేందుకు గంటల తరబడి వాహనం కోసం ఎదురుచూసే పరిస్థితి. ఇది ప్రజల గౌరవాన్ని తగ్గించే విధానంగా విమర్శలు వెల్లువెత్తాయి. గత ప్రభుత్వ అవ్యవస్థకు ముగింపు పలుకుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా తిరిగి రేషన్ షాపులను పునఃప్రారంభించింది. ఈ మేరకు తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. సంపూర్ణ సమయపాలనతో – పారదర్శక విధానంలో పంపిణీ. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇప్పుడు కార్డుదారులకు ఇకపై అలాంటి ఇబ్బందులు ఉండవు. నెలలో ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాల ద్వారా సరుకులు తీసుకునే వీలుంటుంది," అని తెలిపారు. **పెద్దల పట్ల ప్రత్యేక దృష్టి:** 65 సంవత్సరాలు దాటిన ఒంటరి వృద్ధులు, వికలాంగులు, భార్యభర్తలిద్దరూ వృద్ధులైన కార్డుదారుల కోసం రేషన్ షాపుల వారీగా ప్రత్యేక జాబితాలు సిద్ధం చేశామని తెలిపారు. వీరికి 1వ తేదీ నుంచి 5వ తేదీ లోగా రేషన్ డీలర్లు వారి ఇంటికే వెళ్లి సరుకులు అందజేస్తారని వెల్లడించారు. **పోర్టబిలిటీ – ఎక్కడైనా రేషన్ పొందే అవకాశం:** ఇల్లు మారినవారికి కూడా పోర్టబిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణంలోనే సరుకులు పొందే అవకాశం కల్పించామని తెలిపారు. **సాంకేతికతతో అవినీతి రహిత పంపిణీ:** పంపిణీలో పారదర్శకత కోసం ప్రభుత్వం సరికొత్త మొబైల్ యాప్ అభివృద్ధి చేసిందని, దీని ద్వారా ప్రతి డీలర్ వివరాలు, ఫోటోలతో సహా ప్రజలకు కనిపించేలా ఉంటాయని తెలిపారు. ఇది డీలర్ల వ్యవహారాలపై పర్యవేక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. **పథకాలు మారవచ్చు– గౌరవం మారకూడదు:** ప్రజల గౌరవాన్ని కాపాడుతూ,సాంకేతికత ఆధారంగా పారదర్శక పాలనను అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

## టిడ్కో గృహ లబ్ధిదారుల ఆందోళన



**గాజువాక, జూన్ 1, మేజర్‌న్యూస్:** దువ్వాడ దరి మంగళ పాలెం లోని టిడ్కో గృహాల వద్ద లబ్ధి దారులు ఆందోళన చేపట్టారు . ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు మండు టెండ ను సైతం లెక్కచేయకుండా టిడ్ కో గృహ సముదాయం గేట్ వద్ద రోడ్డు పై బైఠాయించి టిడ్ కో లబ్ధిదారులకు గృహాలు తక్షణమే మంజూరు చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని నినదించారు . సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టిడ్ కో ఇళ్ళు నిర్మించి పదేళ్ల దాటినప్పటికీ ఎంపికైన లబ్ధి దారులకు గృహాలను కేటాయించలేదని ఆరోపించారు . కొంత మంది లబ్ధి దారులకు సేల్ డీడ్ లు ఇవ్వలేదని , లబ్ధి దారులు టిడ్ కో ఇళ్లకు సొమ్ము చెల్లించిన ప్పటికి గృహాలు అలాట్ మెంట్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు . లబ్ధి దారుల ఆందోళనకు దిగి వచ్చిన టిడ్ కో ,టాటా ప్రాజెక్టు అధికారులు స్పందించి చర్చలకు వచ్చారని , మూడు రోజుల్లో స్థానిక ఎమ్మెల్యే , అధికారులతో చర్చిస్తామని అన్నారు . మూడు నెలలలో కనీస సౌకర్యాలు కల్పించి , లబ్ధి దారులకు గృహాలను అందజేస్తామని అన్నారు . ఈ చర్చల్లో టిడ్ కో డి.ఈ రాజేష్ , టాటా ప్రాజెక్టు అధికారి సోమేష్ , దువ్వాడ పోలీస్ స్టేషన్ ఎస్. ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు . ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇంకా ఈ ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె. వన జాక్షి , సమితి సభ్యులు జి.ఆనంద్ , కె.అచ్యుత రావు , పిల్లా పద్మ, గృహ లబ్ధి దారులు రొక్కమ్. శ్రీనివాస్ రావు , గోపి ,పి. అప్పల రాజు, భాస్కర్ రావు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో రేషన్ డిపోలు



**ఆమదాలవలస రూరల్, జూన్ 1, మేజర్‌న్యూస్:** ప్రజలకు రేషన్ సరుకులు అందించేందుకు రేషన్ డిపోలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస మండలంలో తొగరం, కలివరం గ్రామాల్లో రేషన్ డిపోలు ద్వారా లబ్ధిదారులకు అందించు రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డిపోల ద్వారా లబ్ధిదారులకు సమయానికి సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే తెచ్చి సరుకులను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. డిపోల ద్వారా సరుకులను సమయానికి పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ డీలర్లు, టిడిపి నాయకులు తమ్మినేని రాజు, బండి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపేటలో రేషన్ డిపో పునః ప్రారంభం...



**నరసన్నపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పెద్ద పేట రేషన్ డిపో వద్ద రేషన్ అందజేస్తున్న టిడిపి నాయకులు. నేటి నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా దారిద్యరేఖకు దిగువనున్న నిరుపేద ప్రజలకు అందించే నిత్యవసర సరుకుల పంపిణీ మళ్లీ మొదటికి వచ్చింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎండియు వాహనాల ద్వారా ఇంటి వద్దకే రేషన్ పేరుతో ఏర్పాటు చేసిన వాహనాలకు స్వస్తి పలికిన కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్ల వ్యవస్థకు ప్రాణం పోసి, రేషన్ షాపుల వద్దే సరుకులు అందించే వ్యవస్థను తీసుకువచ్చింది. వృద్ధులకు, వికలాంగులకు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మాత్రం ఇంటి వద్దకే రేషన్ అందించాలని డీలర్ ను సూచించింది. 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8 నుండి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు నుండి 8 గంటల మధ్య డీలర్ల అందుబాటులో ఉంటారు. రేషన్ సరుకులు వద్దనుకుంటే డిబిటి పద్ధతిలో నిరుపేదలైన రేషన్ కార్డుదారులకు నగదు జమ చేస్తారు. రేషన్ డిపో డీలర్లు అక్రమాలకు పాల్పడితే క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని ప్రభుత్వం పేర్కొంది.

## రాష్ట్ర యువజన కార్యదర్శి గా యర్రా చక్రవర్తి



**నందిగాం, జూన్ 1, మేజర్‌న్యూస్:** వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి గా నందిగాం మండలానికి చెందిన మాజీ ఎమ్.పి.పీ భర్త యర్ర చక్రవర్తి నియమితులైనారు. ఈ సందర్భం లో శనివారం వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి పేరాడ తిలక్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా నియమితులైన చక్రవర్తి ని తిలక్ అభినందించారు.. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు నడుపూరు శ్రీరామమూర్తి, సత్తారు సత్యం, తమన్నగారి కిరణ్, హనుమంతు వెంకటేశ్వరరావు, తమరి ఫల్గుణరావు, కిల్లి అజయ్ కుమార్, పోలాకి మోహన్ రావు, కనితి నారాయణమూర్తి, చిన్ని జోగారావు యాదవ్ బమ్మిడి తులసీరావు, కర్ణిక జీవనరావు, పీత రమనబాబు, పినకాన వైకుంఠరావు, అంబోడి విష్ణు తదితరులు చక్రవర్తి ని అభినందించారు.

## నెలలో 15 రోజులూ చౌక ధరల దుకాణం

### - సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి



**సారవకోట, జూన్ 1, మేజర్‌న్యూస్:** పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలు గత ప్రభుత్వంలో మూసేసి, ఇంటింటికి అందిస్తాం అని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేయటమే కాకా జీతాలు ఇతర ఖర్చులు రూపేణా వేలాది కోట్లు నిధులు దూర్వినియోగం అయ్యావాన్నారు. తీరా ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు.. ఉదయం 8 గం.ల నుంచి 12 గం.ల వరకు అలాగే సాయంత్రం 4గం. ల నుండి 8 గం.ల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందించనున్నారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంది. అంతేకాకుండా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించనుందాన్నారు. అదే కాకుండా బియ్యం వద్దునేవారికి డైరెక్ట్ గా వాళ్ళ అకౌంట్ కి జమ చేయటం జరుగుతుందని ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందన్నారు కత్తిరి. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు తర్ర బాలకృష్ణ, కత్తిరి పూర్ణారావు, దొడ్ల నర్సింహామూర్తి, గుమ్మపాడు చౌక దుకాణాలు డీలర్ ముద్దాడ వినాయకరావు మరియు గ్రామస్తులు పాల్గున్నారు.

## ప్రభుత్వ రేషన్ దుఃఖానాలు ప్రారంభం



**నందిగాం, జూన్ 1, మేజర్‌న్యూస్:** రేషన్ డిపో పునప్రారంభం ఆనందదాయకమని, మండలం లో గల కనితివూరు గ్రామ నీటి సంగం అధ్యక్షులు , నందిగాం నీటి సంగం అధ్యక్షులు కొన్ని జయరాం, రాంపురం గ్రామ టీడీపీ నాయకులు పినకాణ జోగారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు తులుగు మహేష్ , బడబండ గ్రామంలో, బెజ్జిపల్లి గ్రామంలో, శివారంపురం గ్రామంలో, ఆయా గ్రామ నాయకులు ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల్లో పాల్గొని ప్రజలకు రేషన్ అందించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాతపద్ధతిలో రేషన్ అందించటం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి రేషన్ సరకుల పంపిణీ రోడ్లపైనే ఎండనక, వాననక నిలబెట్టి పంపిణీ చేసిన సంగతి తెలిసిందే ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు, పౌర శాఖా మంత్రి మనోహర్ ల ఆలోచనతో పునః ప్రారంభమయ్యాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సరకులు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని, ఏ ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా చూసుకోవాలన్నారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగా పంపిణీలో స్థానిక అధికారులు, కార్యకర్తలు కూటమి నాయకులు, జనసేనా కార్యకర్తలు, బీజేపీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ఆముదాలవలసలో క్రీడా రంగాన్ని అభివృద్ధి చేస్తాం

### -ఆడిటోరియం నిర్మిస్తాం

### -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్




**ఆమదాలవలస, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆముదాలవలసలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాల వలస పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సీఎం సిసి ఎమ్మెల్యే కప్ టి-20 ఏసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు ఆమదాలవలస అని, క్రీడల్లో మేటి అయిన ఈ ప్రాంతానికి ఆడిటోరియం నిర్మాణం చేపడతామని, డిజిటల్ లైబ్రరీ నిర్మాణం ద్వారా ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందించాలని ఉద్దేశంతో నిర్మాణాలు చేపడతామన్నారు. మూడు కోట్ల రూపాయల తో స్టేడియం నిర్మిస్తే గత వైసిపి పాలకులు దాన్ని విధ్వంసం చేశారని తిరిగి ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. వీటిని కార్పొ రేట్ సంస్థల మాదిరిగా నిర్మిస్తామన్నారు. అన్ని రంగాల్లో యువతను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడ రంగం ద్వారా ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని తెలియజేశారు. క్రీడల పై యువత ఆసక్తి పెంచుకోవాలని తెలియజేశారు. ఆముదాలవలస పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఎసిసి ఆధ్వర్యంలో సీఎం సిసి ఎమ్మెల్యే కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు ఇయజ్, హసన్ రాజ, బెనర్జి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, బోర గోవిందరావు, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, ఈశ్వరరావు, అమృతేష్, అయ్యప్ప, సుప్రియ, సునీత, కూన ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్య లు పరిష్కరించాలని బైక్ ర్యాలీ



**మెలియాపుట్టి, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆప్ షోర్ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి సింహాచలం డిమాండ్ చేశారు. ఆదివారం మెలియాపుట్టి మండలంలోని నిర్వాసిత గ్రామమైన చీపురుపల్లిలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 ఏళ్లు కావస్తున్న ప్రాజెక్టు పని నత్తనడకగా సాగుతోందని ధ్వజమెత్తారు. సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేయనందువలన కటాఫ్ డేట్ 2025 డిసెంబర్ కు పెంచాలని, అదేవిధంగా 2022 వ సంవత్సరంలో ప్రాజెక్టుల సందర్శనార్థం సిపిఐ రాష్ట్ర బృందం పర్యటించడం సందర్భంగా డిమాండ్ ప్రకారం ఆనాటి ప్రభుత్వం రీ సర్వే చేయడం జరిగిందని, ఆ సర్వేలో 132 మంది వలస వెళ్లిన బాధితులు ఉన్నారని ఆ బాధితులకు భూ పరిహారాలు, ప్యాకేజీలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. నిర్వాసితులు దీక్షలు చేస్తున్న అధికార యంత్రాంగంలో చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 18 ఏళ్ల నిండిన యువతకు ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. నిర్వాసితులందరికీ ఇల్లు నిర్మాణం కోసం ఐదు సెంట్లు స్థలం ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూములకు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా హిరమండలం నిర్వాసితులకు ఇచ్చిన 460 జీవో ప్రకారం పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. నిర్వాసితులందరికీ అంత్యోదయ కార్డుల మంజూరు చేయాలని, డి పట్టా భూములకు సొమ్ములు చెల్లించాలని, చెల్లించిన చెల్లింపుల్లో తేడాలు ఉన్నాయని వాటిని సవరించి పూర్తి పరిహారం ఇవ్వాలని అన్నారు. స్థానిక సర్పంచ్ ఈశ్వర రావు, విజయకుమార్, కిరణ్, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కూటమి నేతలు



**పాయకరావుపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** పాయకరావుపేటలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం కూటమి నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చిట్టిబాబు,జనసేన నాయకుడు తోట నగేష్,మజ్జురి నారాయణరావు,జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,పల్లా విలియం కేరి,జూ రెడ్డి ప్రసాద్,ముంజులూరి దుర్గాప్రసాద్,వేములపూడి అప్పారావు, రేషన్ డీలర్లు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన గెడ్డం బుజ్జి



**పాయకరావుపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** గుంటపల్లి గ్రామంలో చౌక ధరలు దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి,గెడ్డం కన్నబాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కరెడ్ల దొరబాబు,జిల్లా జనసేన పార్టీ సాంస్కృతిక కార్యదర్శి పల్లి దుర్గారావు,పలియాల లచ్చబాబు,కే. శ్రీను,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోను పునః ప్రారంభించిన పల్లా విలియం కేరి



**పాయకరావుపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ఇందిరా కాలనీలో ఉన్న 34వ రేషన్ డిపోను ఆదివారం అనకాపల్లి జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్ల విలియం కేరీ పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ దుకాణాలు ప్రతి నెల 1వ తేదీ నుండి 15 వ తేదీ వరకు ప్రతి రోజు 12 గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా రేషన్ డిపోలు మార్చడం జరిగిందని తెలిపారు.ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ తాటిపాక లోవరాజు,ఎమ్మెలి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గూడుపమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**నక్కపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలోని రేబాక గూడుపమ్మ ఆలయానికి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తులు పోటెత్తారు. ముందుగా ఆలయంలో అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ అనంతరం శ్రీసూక్తం, దుర్గా సూక్తం, అష్టోత్తర శతనామార్చన, కుంకుమ పూజలు చేశారు. భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. యానాం, రాజమహేంద్రవరం, ఊడూరు, నక్కపల్లి, ఉపమాక, తుని, పాయకరావుపేట ప్రాం తాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని ఆలయ ప్రాంగణంలో వున్న ఉపాలయాలను దర్శిం చుకున్నారు. మరికొందరు ఆలయ ప్రాంగణంలోనే వంటలు తయారు చేసుకుని భోజనాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎంతో సందడిగా గడిపారు. పిల్లల కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కూటమి నేతలు



**నక్కపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** రాజయ్యపేట గ్రామంలో రేషన్ సరుకులు చౌక ధరల దుకాణం పంపిణీ పునఃప్రారంభం అయిందనీ జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు(బుజ్జి) అన్నారు.ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ఇకపై ప్రతి నెల 1 నుండి 15 వ తేదీ వరకు, రేషన్ సరుకులు చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తారని, గత ప్రభుత్వంలో వాహనాల ద్వారా పంపిణీ వల్ల పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, అటువంటి ఇబ్బందులు లేకుండా కూటమిప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్స, ఎంపిటిసి పిక్కి సత్తయ్య ,సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, జడ్పిటిసి గోశాల కాసులమ్మ, బొంది గుర్రన్న, పిక్కి చిన్నారి ,పిక్కి కిరణ్, పిక్కి దేవుడు, మదద రాంబాబు, వాసుపల్లి రాము, పిక్కి కోటి ,బొందలపు అప్పలరాజు ,దైలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాకపల్లిలో రేషన్ షాప్ పునః ప్రారంభం



**దేవరాపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ దుకాణాలు మళ్ళీ పునః ప్రారంభమయ్యాయి. మండలంలోని వాకపల్లి గ్రామంలో రేషన్ డిపోను కూటమి నాయకులు ఆధ్వర్యంలో పునఃప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో దొగ్గ అప్పలనాయుడు, బుదిరెడ్ల అప్పారావు,, నక్కెళ్ల నాగమణి, గొర్రపల్లి భాస్కరావు, పెనగంటి సింహాచలం నాయుడు, ఏలిశెట్టి పాత్రుడు, సబ్బవరపు బాలబాబు, వేపాడ నరసింహానాయుడు, బుదిరెడ్ల వెంకట్రావు, పిన్నింటి ఈశ్వరావు, బుగత చిన్నారావు, శేశెట్టి కోటేశ్వరావు, ద్వారపూరెడ్డి అప్పారావు, దొగ్గ రమేష్, బుదిరెడ్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## 8 కేజీలు గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**నర్సీపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో పెద్ద బొడ్డేపల్లి జంక్షన్ వద్ద చోడవరం రోడ్లో పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా బ్యాగుతో తిరుగుతుండగా పట్టణ ఎస్ఐ రమేష్ సిబ్బందితో కలిసి వారి వద్ద నుండి బ్యాగ్ లను పరిశీలన చేయగా ఎనిమిది కేజీల గంజాయి ప్యాకెట్లలో లభించిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారువీరిద్దరూరూ తమిళనాడు ప్రాంతం కోయంబత్తూరు చెందిన . స్నేహితులు కే హరీష్ యు .కన్నన్ వీరిద్దరూ గంజాయి కొనుగోలు చేసి కోయంబత్తూరులో చిన్న చిన్న ప్యాకెట్లలో అమ్మే అలవాటు ఉందని తెలిపారు .వీరిద్దరూ కోయంబత్తూరు నుండి ట్రైన్ లో మూడు రోజుల క్రితం విశాఖపట్నం చేరుకొని చీడికాడ మండలంలో గతంలో గంజాయి అమ్మే వ్యక్తులతో పరిచయం ఉన్న కారణంగా వారి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసుకుని నర్సీపట్నం ప్రాంతానికి వస్తున్నారని తెలిపారు. పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు వీరిద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్లు ఉమామహేశ్వరరావు. రమేష్ పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి




**నర్సీపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలం డొంకాడ గ్రామ దళితులపై దాడి చేసిన వారిని తక్షణమే అష్ట చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో సమావేశం నిర్వహించారు అనంతరం జిల్లా కార్యదర్శి ఈ రెల్లి చిరంజీవి మాట్లాడుతూ డొంకాడ గ్రామంలో దళిత యువకులు టెంట్ హౌస్ లో పనిచేస్తుండగా ఆ గ్రామంలో 18 వ తేదీన పెళ్లి మండపం వేయడానికి వెళ్లారు ఆ పెళ్ళిలో సెల్ ఫోను పోయిందని నెపంతో పిలిచి అడిగి దౌర్జన్యంగా కొట్టారని కులం పేరుతో దూషించి కొట్టడం జరిగిందని ఈ సంఘటనపై రెండు వారాల కిందట పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని నేటికీ కూడా దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు దళితులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయకపోవడం అన్యాయమని దళితులకు ఇంకేం రక్షణ కల్పిస్తారని అని అన్నారు ఇప్పటికైనా దళితులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని తెలిపారు స్వతంత్రం వచ్చి 76 ఏళ్ళు గడుస్తున్న దళితులపై మహిళలపై దాడిలనే ఆగడం లేదని ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటే ఇటువంటి దారులు జరగకుండా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో గుడాల శ్రీను నాగేశ్వరరావు బుచ్చియ్య పాల్గొన్నారు.

## యోగా ఒక వరం - ఆరోగ్యానికి చక్కని మార్గం

**-ఎంపీడీవో డీ సీతారామరాజు**




**నక్కపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** పిల్లల నుంచి పెద్దల వరకూ యోగా చేయడం ప్రస్తుత రోజుల్లో ఒకవరమని, ఆరోగ్యానికి అది చక్కని మార్గమని ఎంపీడీవో డీ సీతారామరాజు చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమ 0లో భాగంగా మండలంలోని ఉపమాక ఆలయం వద్ద శనివారం సాయంత్రం నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తల యోగా ప్రోటోకాల్ ఆసనాల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వత్తిడి నుంచి ఉపశమ నం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రతకు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. 2025 జూన్ 21న విశాఖ కేంద్రంగా జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా డే ప్రపంచ రికార్డు నెలకొల్పే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్నాయని చెప్పారు. యోగా శిక్షణను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యోగా గురువులు దవరసింగి రాంబాబు, డీఎస్వీ సాయి, మాస్టర్ ట్రైనీ ఆదిత్య రుత్విక్ ప్రొటోకాల్ యోగా శిక్షణ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ ప్రతినిధులు దుర్గారాణి, జయమ్మ, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రేషన్ డిపోలలో సరుకులు పంపిణీ ప్రారంభం

**రావికమతం, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ రేషన్ డిపోలలో సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో ప్రారంభమ య్యాయి. మేడివాడలో ఎమ్మెల్యే కెఎస్ ఎన్ రాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరుపాక రేషన్ డిపోలో జెడ్పీ పోతుల రాంబాబు, గొర్లె శీను తదితరులు సరుకులు పంపిణీ కార్యక్రమం ప్రారంభిం చారు. రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారా యణ, సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు రావికమతం రేషన్ డిపోలో సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కిత్తంపేట డిపోలో లో మండల పార్టీ అధ్యక్షుడు రాజన కొండనాయుడు ప్రారంభించారు.



## టిడిపి నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**పాయకరావుపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ నూతన మండల అధ్యక్షులుగా నియమితులైన చించలపు పద్దు మరియు టౌన్ అధ్యక్షులుగా నియమితులైన యాళ్ల వరహాల బాబును పాయకరావుపేట బీజేపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు,బిజెపి పాయకరావుపేట అసెంబ్లీ కన్వీనర్ శ్రీరంగం రమేష్ బిజెపి మండల అధ్యక్షులు మంచాల గాంధీ,టౌన్ అధ్యక్షులు కువ్వల కుమార్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొనే రంగయ్య స్వామి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అల్లం పల్లి ఈశ్వరరావుపై జరిగిన దాడిని ఖండిస్తూ దళిత సంఘాలు నిరసన



**నర్సీపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో బలిఘట్టం ప్రాంతానికి చెందిన అల్లంపల్లి ఈశ్వరరావు పై నిన్న రాత్రి వెంక నాయుడుపేట రోడ్డులో జరిగిన హత్యాయత్నాన్ని నిరసిస్తూ బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాలను కలుపుకొని స్థానిక అబిడ్ సెంటర్లో ఆందోళన నిర్వహించారు.రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కి విగ్రహానికి పూలమాల ఆవిష్కరించి అనంతరం ఆందోళన నిర్వహించారు. పోలీసులు ఈ కేసులో కేవలం ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం మాత్రమే నమోదు చేసి హత్య కేసుగా నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా బహుజన ఐక్యవేదిక కన్వీనర్ బహుజన బొట్ట నాగరాజు మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు అందరిని కంట్రోల్ చేస్తూ సభని విజయవంతంగా నడిపించే సభాధ్యక్షులు స్థానంలో ఉన్న నర్సీపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారు కానీ ఇక్కడ మాత్రం శాంతి భద్రతలను అదుపులో చేయడం లేదని ఇది చాలా బాధాకరమని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ బహుజన వర్గాలు ఈ నియోజకవర్గంలో రాజకీయాలు చేయకూడదా అని ప్రశ్నించారు ఇది ప్రజాస్వామ్యమా లేకపోతే ఆటవిక రాజ్యమా అంటూ చట్టాలను కాపాడాల్సిన పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించి నిందితులపై హత్యాయత్నం కేసును తక్షణమే నమోదు చేయాలని నడిరోడ్డు మీద జరిగినటువంటి ఈ దాడిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి దోషులుఎలాంటి వారైనా కఠినంగా శిక్షలు పడేలాగా చూడాలని డిమాండ్ చేశారు. వైజాగ్ భీమ్ సేన్ కన్వీనర్ రవి సిద్ధార్థ మాట్లాడుతూ మొన్నటికీ మొన్నసాక్షాత్తు ఈ రాష్ట్రానికి హెూం మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న అనిత గారి నియోజకవర్గంలో ఎస్సీలపై దాడులు జరిగాయని ఈరోజు సాక్షాత్తు ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారి నియోజకవర్గం లో ఏకంగా దళిత సామాజిక వర్గానికి చెందిన ఒక నాయకుడి పై హత్యాయత్నం జరగడం చూస్తుంటే ఈ దాడులు హత్యాయత్నాలు, హత్యలు కేవలం దళితుల మీద జరుగుతాయని ప్రభుత్వాలు ఏవైనా సరే దాడులు జరిగేది మాత్రం మామీదేనని ఇది అత్యంత బాధాకరమని తెలిపారు. రోజురోజుకీ ఈ దాడులు మరింతపెరుగుతున్నాయని అంబేద్కర్ ఇండియన్ మిషన్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు సరమండ వీరబాబు మాట్లాడుతూ దళితులు అన్యాయంగా దాడులు చేస్తున్నారని అన్నారు. దళిత నాయకుడు ఆరు గొల్లు రాజబాబు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నర్సీపట్నంలో రాజ్యాంగం అపహాస్యం పాలు అయిందని రాజ్యాంగంలో భావ ప్రకటన స్వేచ్ఛ అనేది హత్యకు గురవుతుందని ఇది నర్సీపట్నం పట్టణ పెద్దలుగా అందరికీ సిగ్గుచేటు అయిన విషయమని తక్షణమే ఇటువంటి హత్యాయత్నాలు జరగకుండా కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్వేరో నెట్వర్క్ రాష్ట్ర కన్వీనర్ చిట్టయ్య మాట్లాడుతూ ఈ ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి హత్యా రాజకీయాలు ఎంత మాత్రం సమంజసం కాదని నర్సీపట్నం లాంటి ప్రశాంత వాతావరణము గల పట్టణంలో నడిరోడ్డులో సీసీ ఫుటేజీల పర్యవేక్షణలో పట్టణ ప్రజలందరి సమక్షంలో కత్తులతో కటారులతో వెంటపడి దాడులు చేయడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని ఇలాంటి దాడులు హత్యలు వలన ప్రశాంతమైనటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని కాబట్టి ప్రభుత్వం తక్షణమే ఈ విషయం మీద లోతైన పరిశోధన చేసి కఠినచర్యలు తీసుకుంటే ఎంతో మంచిదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లంపల్లి ఈశ్వరరావు భార్య మాట్లాడుతూ తన భర్తకి రక్షణ కల్పించాలని హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులపై కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని లేకపోతే ఇలాంటి దాడులు మరెన్నో జరుగుతాయని ఇకపై అలాంటివి ఏమి జరిగినా అవి ప్రభుత్వ వ్యవస్థల ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయని అర్థం చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై మాకు ఎంతో విశ్వాసం ఉందని కానీ దానిని అమలు పరచాల్సిన అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి మాకు మా కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సాల్మన్ రాజు,దేముడు,నాగేశ్వరరావు,సూరిబాబు, అప్పలనాయుడు,జిల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

## 4న వెన్నుపోటుదినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు**

**- తారువలో నిరసన పోస్టర్ ఆవిష్కరణ**



**దేవరాపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పాడి సంవత్సరం పూర్తయిన నేటికీ ప్రజలుకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలుకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు చేపడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు బూడి ముత్యాల నాయుడు తెలిపారు. మండలంలోని తారువ గ్రామంలో ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.

ఈనెల 4న అన్ని నియోజకవర్గ ప్రధాన కేంద్రాలలో వెన్నుపోటుదినం అనే కార్యక్రమం చేపట్టి కూటమి ప్రభుత్వాన్ని నీలదీయడం జరుగుతుందన్నారు. ఈనెల 4 నాటికి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి కావడంతో కూటమి పెద్దలు గడిచిన 2024 సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన ముఖ్యమైన హామీలు సూపర్6 తో పాటు ఇంకా అనేక హామీలను అమలు చేయలేక ప్రజలను నట్టేట ముంచి రాష్ట్రంలో ప్రజలకు జరిగిన నష్టంను ఏ వర్గం అయినా ప్రశ్నిస్తే వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేసి వారిపైన అనేక కేసులు నమోదు చేసి నానా రకాలుగా హింసకు గురిచేయడం జరుగుతుందన్నారు.

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజలకు వెన్నుపోటు తప్పదు అని ప్రజలు అభిప్రాయం మేరకు ప్రజలు తరుపున వారికి మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల ప్రధాన కేంద్రాలులో వెన్నుపోటు దినం అనే కార్యక్రమం ద్వారా నిరసనలు తెలియజేసి ప్రభుత్వం కళ్లు తెరిపించాన్న నిర్ణయంతో బుధవారం మాడుగుల గ్రామం పట్టణ కేంద్రంలో ఉదయం 10 గంటలకు నియోజకవర్గ స్థాయి వెన్నుపోటు దినం కార్యక్రమం జరుగుతున్నందున మాడుగుల నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు చింతల బుల్లి లక్ష్మి , మండల జడ్పీటీసీ కర్రి సత్యం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పంచాడ సింహాచలం నాయుడు ,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు వరదపురెడ్డి సన్యాసిరావు (లలితా నాయుడు) ,అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమాచార హక్కు చట్ట అధ్యక్షులు కోటాన వెంకటరమణ , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు , దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు గొర్రెపోటు రామాదేవి , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు కిల్లాన వెంకటరమణ , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు అన్నం రామునాయుడు,అలమండ ఎంపీటీసీ పోతల వెంకట్రావు ,అలమండ సర్పంచ్ దాడి జగన్ ,వెంకటరాజపురం సర్పంచ్ దాసరి సంతోష్ కుమార్ , వేచలం సర్పంచ్ నాగిరెడ్డి శరారి నాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటిపాము పెద నాయుడు , రుత్తల రాంబాబు , బుగత వెంకటరావు, వేచలపు చిన్నంనాయుడు , రొంగలి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం పంచాయతీ అధ్యక్షులుగా రావి శోభన్ బాబు ఎన్నిక



**అచ్చుతాపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో కొండకర్ల గ్రామంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే యు వి ముర్తి రాజు ఇంటి వద్ద ఆదివారం కార్యకర్తల సమావేశంలో నరేంద్రపురం ఎంపీటీసీ భర్త రావి శోభన్ బాబు కు వైఎస్ఆర్ పార్టీ నుండి మల్లవరం పంచాయతీ బాధ్యతలు అప్పగించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు. మండలం ఎంపీపీ కోన బుజ్జి. మోసయ్యపేట సర్పంచ్ పంచదార పైడిరాజు చీమలపల్లి సర్పంచ్ మరియు వైయస్సార్ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సింహాద్రి బుజ్జి. కొమ్మోజేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ డిపో ప్రారంభించిన కూటమి నాయకులు



**అచ్చుతాపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం. చోడపల్లి గ్రామాలలో నూతన రేషన్ డిపోలను గ్రామ సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్. టిడిపి గ్రామ అధ్యక్షులు కర్రి వెంకటరమణ. జనసేన నాయకులు ఒడిసెల సన్యాసిరావు చేతుల మీదుగా ప్రారంభించి లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేశారు.రేషన్ బియ్యం,నిత్యావసరసరుకుల విషయంలో ఎక్కడ అవినీతికి తావ లేకుండా పంపిణీ జరగాలని వీరు తెలిపారు.జనసేన టిడిపి బిజెపి నాయకులు జిల్లా లోకనాథ్. కాకి శంకరు. కాకి వెంకటేశ్వరరావు. వి. నాగేశ్వరరావు అనుసూరి రమణ. దాసరి నానాజీ. దాసరి శంకర్రావు. వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## మెచ్యూరి ఫంక్షన్‌లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలం చోడపల్లి గ్రామంలో జనసేన పార్టీకి చెందిన కాకి సూకరాజు అల్లుడు కుమార్తె అనుసూరి అప్పలనాయుడు. పద్మజ కూతుర్లు . శ్యామల.షర్మిల మెచ్యూర్ అయిన సందర్భంగా ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్. కూటమి నాయకులు వి. సన్యాసి రాయుడు. వి. సురేష్.ఈ. లోకనాథ్ వి. నాగేశ్వరరావు అనుసూరి రమణ. తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన నిత్యవసర సరుకుల పంపిణీ రేషన్ డిపోల ద్వారా కూటమి ప్రభుత్వం



**అచ్చుతాపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్చుతాపురం మండలం దుప్పుతురు గ్రామంలో నూతనంగా ప్రారంభించిన రేషన్ డిపో నందు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రకట నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే నూతనంగా రేషన్ షాపులను ప్రారంభించడం ఎంతో ఆనందదాయకమని, గత ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చే రేషన్లో ఎన్నో అక్రమాలు జరిగాయని, మన కూటమి ప్రభుత్వంలో ఎంతో పారదర్శకంగా ప్రతివారికి నెలలో 15 రోజులు పాటు ఉదయము మరియు సాయంత్రము రేషన్ డిపో నందు సరుకులు పంపిణీ జరుగుతుందని, వికలాంగులకు మరియు 65 సంవత్సరాల దాటిన వృద్ధులకు ఇంటికి వచ్చి స్వయంగా రేషన్ అందజేస్తారని, రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా చేసి త్వరలోనే అందిస్తారని, కొత్తగా పెళ్లయిన జంటలకు మ్యారేజ్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా కొత్తగా రేషన్ కార్డులను అప్లై చేసుకోవచ్చని, ప్రజలు అందించే రేషన్ విషయంలో కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, ఎవరైనా అక్రమాలకు తావిస్తే కఠిన చర్యలు ఉంటాయని, చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రకారం సూపర్ సిక్స్ హామీలను త్వరలోనే అందజేస్తామని, జూన్ 15వ తేదీ లోపల తల్లికి వందనం పేరుతో విద్యార్థుల తల్లిలో ఎకౌంట్లో డబ్బులు జమ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశం శెట్టి ఎల్లయ్య నాయుడు, దేశం శెట్టి రమణ, గ్రామ సర్పంచ్ శంకర్రావు, గ్రామ శాఖ అధ్యక్షులు బద్ది తాతాజీ, శెట్టి కాసుబాబు, దేశం శెట్టి రమణ, దేశంశెట్టి తాతయ్యాలు,దేశం శెట్టి వెంకటి , శెట్టి సత్తిబాబు, నాగిరెడ్డి నాగేశ్వరరావు, ప్రగడ కొండలరావు,తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయంలో పిల్లలకు తాడు లాగుట ఆట పై అవగాహన



**అచ్చుతాపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం శాఖ గ్రంథాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం లో భాగంగా విజ్ఞాన వేసవి శిబిరాలకు వచ్చిన విద్యార్థులకు రీసోర్స్ పర్సన్ గా నావెల్ డాకి యార్డ్ ఎంప్లాయి ఎన్ .నరేష్ వర్మ గారు పిల్లలకు త్రాడులాగుట అను కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో మేధాశక్తితో పాటు బల శక్తి కూడా నిరూపించుకోవాలిఅని ఆయన అన్నారు అంతేకాకుండా వెయిట్ రాళ్లు 25 కేజీల నుండి 50 కేజీల వరకు కూడా ఎత్తగలిగిన శక్తిని పొందాలి అలా పొందగలగాలంట మనం పౌష్టికమైన ఆహారము తీసుకోవాలి రోడ్ల పైన బళ్ళు బల్ల ల పైన చిల్లర తినిబండారాలు తీసుకోరాదు అటువంటిచిల్లర తిండ్లు మానుకొని మన ఇంటి వద్దనే తయారు చేసిన ఫలహారాల్ని తినగలిగితే మనలో శక్తి పెరగడానికి అవకాశం ఉంటుంది అప్పుడే మనం 25 కేజీల నుండి 75 కేజీలు బరువు రాళ్లు ఎత్త గలంతదుపరి స్థానిక లైబ్రేరియన్ వచ్చిన పిల్లలకు స్వీట్లు పంచడం జరిగినది.

## మండలంలో అట్టహాసంగా రేషన్ దుకాణాలు ప్రారంభం

**- 15 రోజులు రేషన్ దుకాణాలు అందుబాటులో ఉంటాయి**

**- తహసిల్దార్ పి. లక్ష్మిదేవి**



**దేవరాపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** ప్రతినెలా ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని దేవరాపల్లి తహసీల్దార్ పి.లక్ష్మీ దేవి తెలిపారు. ఆదివారం దేవరాపల్లిలో రేషన్ షాపును ప్రారంభించి వినియోగదారులకు సరకులు అందజేశారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ షాపులు పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పెద్దాడ వెంకట రమణ మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, కలిగొట్లలో జనసేన మండల అధ్యక్షులు గోరుపోటు రామూర్తి నాయుడు, టీడీపీ మండల కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు, మాజీ కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, నాగయ్య పేటలో సర్పంచ్ కర్రి పుష్ప, తామరబ్బ కూటమి నాయకులు శెట్టి మంగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు కోసూరి ఈశ్వరరావు, కోసూరు రవి, కడారి శ్రీను, కొమ్ము శివ, దెబరి రాజబాబు, వంతు నాయుడు మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు మొసలి పైడిరాజు. ఉబ్బేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోలో సరుకులు పంపిణీ చేసిన ప్రగడ నాగేశ్వరరావు



**మునగపాక, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో మునగపాక, అరబుపాలెం గ్రామాలలో రేషన్ డిపో లో నిత్యవసర సరుకులను ఆదివారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎం డి యు వాహనాల వద్ద ప్రజలు సరుకుల కోసం గంటల తరబడి నిలబడే వారని, వారి ఇంటి వద్దకు, వీధికు ఎప్పుడు వాహన వస్తుందో తెలియని పరిస్థితిలో ప్రజలు ఉండేవారని,అన్నారు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కష్టాలను తొలగించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాత పద్ధతిలో రేషన్ డిపో వద్దె ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఉదయం 8 నుంచి 12, సాయంత్రం నాలుగు నుంచి 8 అలాగే, నడవలేని వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు, ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దొడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ విడుదల



**కొత్తూరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చి ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో ప్రజలకి చ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచి నందుకు నిరసన గా ఈ నెల నాలుగున నిర్వహించే కార్యక్రమ వాల్ పోస్టర్ ను స్థానిక వైసీపీ నాయకులు విడుదల చేశారు. శ్రీకాకుళం రోడ్డు లో గల వైయస్సార్ విగ్రహం వద్ద ఈ పోస్టర్ విడుదల చేశారు. ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం విస్మరించినదుకు నిరసన గా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు వైసీపీ నేతలు పేర్కొన్నారు. నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు నేతలు తరలి రావాలని మండలపార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యంపిపి సవర సావిత్రి, గండివలస ఆనందరావు, యంపిటిసి ప్రతినిధి ఆగతముడి నాగేశ్వరరావు , తదితరులు పాసల్గొన్నారు

## రేషన్ కోసం డీలర్ల వద్దకే ప్రారంభం



**రణస్థలం, జూన్ 1, మేజర్‌న్యూస్:** రేషన్ డిపో పునప్రారంభం ఆనందదాయకమని, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకటభానోజీ పాల్గొని ప్రజలకు రేషన్ అందించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాతపద్ధతిలో రేషన్ అందించటం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి రేషన్ సరకుల పంపిణీ రోడ్లపైనే ఎండనక, వాననక నిలబెట్టి పంపిణీ చేసిన సంగతి తెలిసిందే ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు, పౌర శాఖా మంత్రి మనోహర్ ల ఆలోచనతో పునః ప్రారంభమయ్యాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సరకులు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని, ఏ ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా చూసుకోవాలన్నారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగా

పంపిణీలో లో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ, జనసేన యువనాయకుల సువ్వాడ రామారావు, వార్డ్ నెంబర్ చిన్న రావు, వి ఆర్ ఓ జగన్నాథ్, అప్పారావు, డీలర్ వెంకట్రావు, బిజెపి రత్నం, పాపారావు, కార్యకర్తలు కూటం సభ్యులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ చేసి జిల్లా అధ్యక్షులు కలమట.



**కొత్తూరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి డిపోల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని మాతల గ్రామం లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ ప్రారంభించారు. మొదటి రోజున కార్డు దారులకు రేషన్ పంపిణీ చేశారు. పాతవిధానంలో రేషన్ పంపిణీ అమలు చేస్తుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డిపోలకు వెళ్లలేని వృద్ధులకు నేరుగా ఇంటికి రేషన్ అందజేయడం జరుగుతుందని అన్నారు. యం డి యు వాహనాలు ద్వారా రెండు రోజులు మాత్రమే పంపిణీ చేసేవారని డిపోల ద్వారా పదిహేను రోజులు వినియోగదారులకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలు పదిహేను రోజుల్లో ఎప్పుడైనా సరకులు తీసుకోవచ్చునని అన్నారు.

## రేషన్ డిపోల ద్వారా పంపిణీ ప్రారంభించిన నేతలు



కొత్తూరు, జూన్ 1, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డిపోలో ద్వారా ప్రారంభమైన పంపిణీ ని మండలంలో లాంచానంగా పలువురు దేశం నేతలు ప్రారంభించారు. మండల కేంద్రమైన కొత్తూరు 1,2 డిపోలలో మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు కార్డు దారులకు రేషన్ పంపిణీ చేశారు. మెట్టూరు డిపోలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు ప్రారంభించాగా, కర్లెమ్మ పంచాయతీ లో సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాస్ ప్రారంభించారు. ప్రభుత్వం పాతపద్దతి లో రేషన్ సక్రమంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకొందని వైస్ యంపిపి తులసి వరప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని కోరారు. ప్రారంభోత్సవ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు, టోంప ల తిరుపతిరావు, అరుబోలు దశరద రావు,రేగేటి కన్నయ్య స్వామి,యల్ తిరుపతి రావు, ఎద్దు కన్నం నాయుడు, వాసు, వి ఆర్ ఓ గిరీష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్డుదారులకు ఇబ్బందులు కలగకుండా రేషన్ పంపిణీ చేయాలి

### రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి



**టెక్కలి, జూన్ 1, మేజర్‌న్యూస్:** రేషన్ కార్డుదారులకు రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పెద్ద బ్రాహ్మణ వీధిలో ఉన్న రేషన్ డిపోను ఆయన చేతుల మీదుగా పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మళ్లీ అందరూ స్వలాభం కోసం ఎప్పటిలాగే రేషన్ డిపోలు వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తుందని అన్నారు. ప్రజలకు ప్రతి సమయంలో కూడా అందుబాటులో ఉండే విధంగా మళ్లీ డిపోలో ఏర్పాటు చేసిందని,1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ నిరంతరం జరుగుతుందని తెలిపారు. అలాగే 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఎప్పటిలాగే తమ ఇంటి వద్దకు తీసుకువచ్చి విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులను పంపిణీ చేయాలని, ప్యాకెట్లు పై ఎక్సపైర్ డేట్ ను మరియు రేషన్ బరువు కొలతల్లో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని డీలర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, పట్టణ అధ్యక్షులు కోళ్ల లవ కుమార్, దల్లి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4న వెన్నుపోటు దినం

### కూటమి ప్రభుత్వంపై నిరసన గళం



**పాతపట్నం, జూన్ 1, మేజర్‌న్యూస్:** వై.ఎస్.ఆర్.సి.పి. రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు జూన్ 4వ తారీఖున జరగనున్న "వెన్నుపోటు దినం" కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గళం విప్పాలని ప్రజలకు, వై.ఎస్.ఆర్.సి.పి. శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, వై.ఎస్.ఆర్.సి.పి. శ్రేణులపై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని ఆమె తీవ్రంగా ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో హత్యలు, దాడులు, విధ్వంసాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. దళితుల వెలివేతలు, సాంఘిక బహిష్కరణలు తరచూ జరుగుతున్నాయని, మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు భారీగా పెరిగాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి భద్రతను కుదించడం కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిదర్శనమని ఆమె విమర్శించారు. భారీ ఎత్తున అవినీతి, ప్రజాధనం వృధా కూటమి ప్రభుత్వం ల్యాండ్, శాండ్, మైన్, లిక్కర్, మట్టి మాఫియాలకు తెరతీసిందన్నారు. అమరావతి నిర్మాణ పనుల్లో అపారమైన అవినీతి జరుగుతోందని, కూటమి నేతల గగన విహారానికి కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతోందని మండిపడ్డారు. సంక్షేమ పథకాలకు డబ్బులు లేవంటూనే విమానయానానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. "సూపర్ సిక్స్, సూపర్ సెవెన్" హామీలిచ్చిన చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని అటకెక్కించిందని, ఏ ఒక్క పథకం అమలు చేయకుండా, హామీలు నెరవేర్చకుండా ఏడాది గడిపిందని విమర్శించారు. అమ్మ ఒడి, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు, 50 ఏళ్లకే పింఛన్, రైతు భరోసా, దీపం వంటి పథకాల అమలులో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు–నేడు, ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం, సి.బి.ఎస్.ఈ., టోఫెల్ వంటి పథకాలను రద్దు చేశారన్నారు. గోరు ముద్ద పథకం ఘోరంగా మారిందని, గురుకుల పాఠశాలల్లో అతిసారం, ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పేరు మార్పు, నెట్వర్క్ ఆసుపత్రులకు రూ.3 వేల కోట్ల బకాయిలు, వైద్య సిబ్బంది నియామకాలు లేకపోవడం, 104, 108 వాహనాల డ్రైవర్ల జీతాల చెల్లింపులో జాప్యం జరిగిందన్నారు. విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలకు గ్రహణం పట్టిందని, మందు బిల్లలకూ డబ్బులు లేకపోవడం, ఫ్యామిలీ డాక్టర్ పథకం రద్దు, ఆరోగ్య సురక్షా శిబిరాల రద్దు జరిగిందన్నారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూపొందించిన విప్లవాత్మకమైన సచివాలయ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఉద్యోగాలు లేకపోవడం, ఉన్న ఉద్యోగాలను ఊస్టింగ్ చేయడం వంటివి జరుగుతున్నాయన్నారు. సుమారు 2.60 లక్షల మంది వాలంటీర్లను, బేవరేజెస్ కార్పొరేషన్ లో 18,000 మందిని, ఏపీ ఫైబర్ నెట్ లో 2,000 మందిని, రేషన్ అందించే ఎం.డి.యు. వాహనాల రద్దుతో 20,000 మంది ఉపాధిని కోల్పోయారని ఆమె తెలిపారు. ఈ కూటమి పాలనలో నిర్వహిస్తున్న తీరు పై ప్రజలు ఆలోచించాలని, వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు.

## విద్యార్ధులకు అందించిన సేవలే గుర్తింపునిస్తాయి

**కోటబొమ్మాళి, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఏ ఉపాధ్యాయుడ్కైన విద్యార్ధులకు అందించిన సేవలే గుర్తింపు నిస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ తిరుమల చ్కైతన్య అన్నారు. మండలం కురుడు జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా పని చేసి ఆదివారం ఉద్యోగ విరామణ చెందిన ఖగేశ్వరరావు సన్మానసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖగేశ్వరరావు ఎంతో మంది విద్యార్ధులకు ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్ళారని, ఆయన విద్యార్ధులకు, ఉపాధ్యాయులకు అందించిన సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. అనంతరం ఖగేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఈవో విలియన్స్, మండల విద్యాశాఖాదికారి ఎల్వీ ప్రతాప్, ఉపాధ్యాయులు సనపల కరుణ్‌కుమార్, డి. గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



## కేశవరావు కుటుంబసభ్యులను పరామర్శించిన కృపారాణి దంపతులు



**కోటబొమ్మాళి, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఇటీవల పోలీసులు కాల్పులలో మృతిచెందిన మండలం జీయన్నపేట గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు కుటుంబసభ్యులను మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, డాక్టర్ రామ్మోహన్‌రావు, కుటుంబసభ్యులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలువురు కేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సీఎం సిసి ఎమ్మెల్యే కప్ విజేతగా

# నరసన్నపేట వైఎంసిఏ జట్టు

### – అభినందించిన వైఎంసిఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు



**నరసన్నపేట, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఆమదాల వలస పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సీఎం సిసి ఎమ్మెల్యే కప్ టి-20 ఏసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేత గా నిలిచిన నరసన్నపేట వై ఎం సి ఏ క్రికెట్ జట్టు. టాస్ గెలిచిన వై ఎం సి ఏ జట్టు బౌలింగ్ ఎంచుకొని చిక్కోలు చేత జట్టుకు నిర్ణీత 20 ఓవర్లలో 162 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీసింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన వైఎంసీఏ జట్టు 17.3 ఓవర్లలో 164 పరుగులు సాధించి విజయం సాధించింది. గెలుపొందిన జట్టుకు రాష్ట్ర పియుసి చైర్మన్ ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ విన్నర్ కప్, ప్రైజ్ మనీ అందించారు. జిల్లాస్థాయిలో జరిగిన క్రికెట్ పోటీలలో ప్రతిభను కనబరిచిన వై ఎం సి ఏ జట్టును వైఎంసిఎస్ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు అభినందించారు. వై ఎం సి ఏ జట్టు క్రికెట్ క్రీడలో రాణిస్తుందని, నరసన్నపేట వైఎంసీఏ జట్టుకు ఒక ప్రత్యేక స్థానం ఏర్పడిందని చిట్టి బాబు అన్నారు. కూటమి ప్రభుత్వం యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుందని, క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడల ద్వారా చాలామంది ఉన్నతమైన ఉద్యోగాలు సాధించారని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఎసిసి ఆధ్వర్యంలో సీఎం సిసి ఎమ్మెల్యే కప్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆమదాలవలసలో నిర్వహించారు.

## పలాసలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పలాస, జూన్ 1, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికతో చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు.కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థుల కాశీబుగ్గ లో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు,నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు.సుమారు 60 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరడంతో పండుగ వాతావరణం ఏర్పడింది.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట,పాటలతో సందడి చేశారు.కార్యక్రమంలో జామి కృష్ణారావు,కోరాడ మురళి,బెహరా వేణుగోపాలరావు,చక్రధర్,డొంబురు ( గోవింద్) జీఎంఎస్ అనిల్ రాజ్,హరికృష్ణ, ఎస్.గిరిధర్,పిట్ట నాగేశ్వరరావు,డేనియల్, కె.కృష్ణ,బోగి శ్రీను,ప్రసాద్,ధనుంజయ,ఎస్.కే జిలానీ,తిరుమలరావు,పి మహేశ్,సీహెచ్ ధనలక్ష్మి,గీతా త్రిపాఠి,విజయ లక్ష్మి,శేషాదేవి, సరళారాణి,సప్ప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలి

### ఏపీటీపీసి చైర్మన్ వజ్జ.బాబురావు



**పలాస, జూన్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రేషన్ సరకుల పంపిణీ కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా సక్రమంగా నిర్వహించాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు కోరారు. ఈ మేరకు పలాసలో పెంట ఉదయ్ శంకర్ రేషన్ డిపోలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్దిదారులకు సరకులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అన్ని డిపోల్లో ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించామన్నారు.గతంలో ఇంటింటికీ రేషన్ పేరుతో నిధులు వృధా చేయడంతో పాటు సక్రమంగా రేషన్ పంపిణీ జరగలేదన్నారు.వాహనం వెనుక క్యూకట్టుకొని సరకులు తీసుకువచ్చే పరిస్థితి ఉండేదని,గతంలో ఇచ్చిన మాదిరిగా డిపోల్లోనే రేషన్ పంపిణీ నిర్వహించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరికి రేషన్ సక్రమంగా పంపిణీ జరుగుతుందని, వికలాంగులు,వృద్ధులుకు నేరుగా వారి ఇళ్లకే సరకులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేసారు.కార్యక్రమంలో పలాస తహశీల్దార్ టి కళ్యాణ చక్రవర్తి, తెదేపా నేతలు బడ్డ నాగరాజు, మల్లా శ్రీనివాసరావు,పట్టణ టీడీపీ కార్యదర్శి సప్ప నవీన్,కొరికాన శంకర్,బద్రి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేయండి

### మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



**పలాస, జూన్ 1, మేజర్‌న్యూస్:** మోసపూరిత హామీలతో గద్దెనెక్కి, పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి,వారి జీవితాలపై గుదిబండగా మారిన కూటమి ప్రభుత్వం తీరుకు నిరసనగా ఈ నెల నాలుగున చేపట్టనున్న వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్,మ్మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు,జిల్లా పరిశీలకులు,ఎమ్మెల్సీ కుంభ రవిబాబులు పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆదివారం వైసీపీ కార్యాలయం ప్రగతి భవన వద్ద గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 4న పది గంటలకు కాశీబుగ్గ బస్టాండ్ ఎదురుగా ఉన్న వైస్సార్ విగ్రహం నుండి వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ మోసపూరిత పాలన పై రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. వైసీపీ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వెన్నుపోటు దినం నిరసన ర్యాలీకి మందస, పలాస,వజ్రపుకొత్తూరు మండల్లాల నుండి సర్పంచ్ లు, ఎంపీ టిసిలు,బూత్ కమిటీ కన్వీనర్ లు,పంచాయతీ పార్టీ అధ్యక్షులు, క్రీయాశీలక కార్యకర్తలు,పార్టీ అభిమానులు, అనుబంద విభాగం నాయకులు,యువత అధిక సంఖ్యలో పాల్గొని వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని వారు కోరారు.వైసిపి సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర,జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు,జిల్లా జడ్పీ ఉపాధ్యక్షుల ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శులు బత్తిన హేమేశ్వరరావు,బోర కృష్ణారావు, దువ్వాడ మధుకేశ్వరరావు,అగ్గున సూర్యారావు,జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు,శిష్టు గోపి,దువ్వాడ రవి,తిర్రి రాజారావు,డల్లి.జానకిరెడ్డి, మహిళా ప్రతినిధులు సుజాత పండా,బోర చంద్రకళ, బళ్ళ ఉషారాణి, పలాస మందస వజ్రపుకొత్తూరు ఎంపీపీ లు ఉంగ సాయికృష్ణ, డొక్కరి దానయ్య యాదవ్,ఉప్పర పిల్లి ఉదయ్ కుమార్ తోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తానంలో రేషన్ డిపోలు ప్రారంభం



**పరవాడ, జూన్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో గల తానాం లో గల రెండు రేషన్ దుఖానాలును ప్రారంభించిన జనసేన పార్టీ పరవాడ మండల్ ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్ . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి, మాజీ ఎంపిపి పైల జగన్నాధరావు, అనకాపల్లి అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్. కన్నూరు వెంకట రమణ ,ఎంపీటీసీ ఆర్ సునీత,అధికార కూటమి నాయకులు ఈ బోనంగి సర్పంచ్ బి శ్రీనివాస్,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, జనసేన నాయకులు రామ గోవిందరావు,ఆర్ అప్పారావు ,డీఎంఎల్ నాయుడు,పైల ముత్యం ,పైల దేముడు బాబు,పైల అప్పారావు,పి డి నాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వఉద్దేశ్యం నెరవేరే విధంగా డీలర్లు నడుచుకోవాలని సూచించారు. మరియు కార్డ్ దార్లు కు అనుగుణంగా నడుచుకోవాలి అని ,అలాగే ఎటువంటి అవకతవకలుకు పాల్పడకుండా ఉండాలని హెచ్చరిక చేస్తూ స్థానిక శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు కు ఎటువంటి చెడ్డ పేరు రాకుండా చూడాలని కోరారు.ఒక వేళ మీ వలన ఆయనకు చెడ్డ పేరు వస్తే మిమ్మల్ని శాశ్వతం గా తొలగిస్తాం అని రేషన్ డీలర్లను హెచ్చరించారు .

## భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలి

**- శాసన సభ్యులు గొండు. శంకర్**



**శ్రీకాకుళం, జూన్ 1, మేజర్‌న్యూస్:** భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, కళలను కొనసాగించాలనిఅవి మన బావితరాలుకు అందిచడం మన బాధ్యత అని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు. శంకర్ అన్నారు. విద్యార్థి దశ నుండే కళారంగాలపై మక్కువ పెంచుకోవాలని, చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు మెలుకవులను నేర్చుకుని, జీవిత గమ్యాలను చేరుకోవాలని, చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సభ్యుల బృందం గత ముప్పై ఐదు సంవత్సరాలుగా ఉచిత వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించటం హర్షణీయమన్నారు. స్థానిక కలెక్టర్ బంగ్లా ఎదురుగా దేవాలయం ప్రాంగణంలో పిల్లలకు ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సహకారంతో, చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ (బాలల విజ్ఞాన, వినోద, వికాస సంస్థ) ప్రారంభించిన విషయం విదితమే, ఈ రోజు ముగింపు కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చెయ్యటం ఆనందంగా ఉందని, విద్యార్థులకు, గురువులకు ప్రశంసా పత్రాలను అందిస్తానన్నారు. పిల్లలకు, మానసికోల్లాసాన్ని పెంపొందించే కళలను తర్ఫీదునిస్తూ, వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సాహం అందిస్తున్న చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ బృందానికి ధన్యవాదాలని, నటుకుల మోహన్ ప్రత్యేక సహకారంతో, పర్యవేక్షకులు ఎల్.నందికేశ్వరరావు, బి.యం.ఎన్. పట్నాయక్, నిక్కు హరిసత్యనారాయణ, చిత్రకళ శిక్షకులు సాయిప్రాద్, నృత్య శిక్షకులు డా. నీరజా సుబ్రహ్మణ్యం, పేపర్ క్రాఫ్ట్ వస్తువులు, కటింగ్ డిజైనర్ దీప్తిలు పిల్లల్లో చురుకుదనం చేకూర్చేవిధంగా తమ సాకారం అందిస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఉచిత వేసవి శిబిరాన్ని పిల్లలంతా సద్వినియోగం చేసుకొని, చదువులో ముందుంటూ ఉన్నత స్థానంలో నిలవాలన్నారు.లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల.మోహన్, జోన్ చైర్మన్ పొన్నాడ. రవికుమార్ డిసి. బి.దేవభూ షణం, నూతన అధ్యక్షురాలు డా. పైడి. సిందూర, నూతన సెక్రటరీ టెక్కమ్ రాంగోపాల్, బి. విశ్వేశ్వర్ రావు, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, శిక్షకులు, పర్యవేక్షణ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిరిమానోత్సవాలకు అన్ని సౌకర్యాలు సిద్ధం చేస్తాం

**- ఎమ్మెల్యే గొండు.శంకర్**



**శ్రీకాకుళం, జూన్ 1, మేజర్‌న్యూస్:** సిరిమానోత్సవాలకు అన్ని సౌకర్యాలు సిద్ధం చేస్తామని, అంగరంగ వైభవంగా సిరిమానోత్సవం జరగాలని, శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక కొత్తపేట నుండి జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంతాల వరకు కాలువాల వ్యవస్థ, శానిటైజింగ్, విద్యుత్ స్థంబాలు, విద్యుత్ అంతరాయాలు, ప్రమాద అవకాశాలపై క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలందించారు. అనంతరం పోలమ్మతల్లి దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకొని, శ్రీకాకుళం మున్సిపల్ కమీషనర్ ప్రసాద్, విద్యుత్ ఏఈ, డిఈ ఇతర అధికారులతో సిరిమానోత్సవాలకు భక్తుల సౌకర్యాలపై తీసుకోవాల్సిన బాధ్యతలను, త్రాగు నీటి సౌకర్యం, కాలువాల పరిశుభ్రత వంటి అంశాలపై చర్చించి, సిరిమానోత్సవాలు పది సంవత్సరాలకు ఒక సారి ఘనంగా చేస్తారని, సుమారు లక్ష మందికి పైగా భక్తులు హాజరవుతారని, వారికి ఎటువంటి అవాంఛనీయాలకు తావునివ్వకుండా, మనమంతా కలసి పండుగను జరుపుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాదారపు. వెంకటేష్, డివిజన్ ఇంచార్జి, కొత్తపేట గ్రామస్థులు, టీడీపీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ డిపోల్లో సరకుల పంపిణి పునఃప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ



**శ్రీకాకుళం / లావేరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** లావేరు మండల హెడ్ క్వార్టర్ లో రేషన్ డిపో ద్వారా సరుకులు పంపిణిని పునః ప్రారంభించి లబ్ధిదారులకు నిత్యావసర సరుకులను అందించిన ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్), పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ కార్డుదారులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం గుర్తించి నాలుగేళ్ల తరువాత రేషన్ డిపో డీలర్లు దుకాణాల ద్వారా కార్డుదారులకు సరకులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిందని, మీ వీలైన సమయం లో సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ముప్పిడి సురేష్, తోటయ్య దొర, మీసాల వెంకటరమణ, పిన్నింటి మధుబాబు తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అందరికీ రేషన్ అందాలన్నదే ముఖ్యఉదేశ్యం

**- ఎమ్మెల్యే గొండు.శంకర్**



**శ్రీకాకుళం, జూన్ 1, మేజర్‌న్యూస్:** పేద ప్రజలందరికీ రేషన్ అందాలన్నదే ప్రభుత్వ ముఖ్యఉదేశ్యమని, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక నక్క వీధిలో రేషన్ డిపో పునప్రారంభంలో ఎమ్మెల్యే గొండు.శంకర్ పాల్గొని పేద ప్రజలకు రేషన్ అందించి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఇప్పుడు ఉండవని, అప్పట్లో వాహనం ఉన్నప్పుడే వచ్చి రేషన్ తీసుకోవాల్సి వచ్చిందని, కొంత మందికి రేషన్ అందేది కాదని గుర్తు సీగేసారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని, అందరికీ రేషన్ అందటామె మా ఆలోచనన్నారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి రేషన్ అందిస్తారన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే తోపాటు, శ్రీకాకుళం మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ కూడా పాల్గొని రేషన్ అందించటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాదారపు. వెంకటేష్, డివిజన్ ఇంచార్జి, డీలర్ డిపో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ




**అచ్యుతాపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** హరి పాలెం గ్రామంలో జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు పోస్టర్ను జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదికగత 38 సంవత్సరాలుగా తెలుగు ప్రజలతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజలు శాస్త్రీయంగా ఆలోచించాలని, మానవత్వంతో జీవించాలని ఆకాంక్షిస్తూ శాస్త్ర ప్రచారంతో ప్రజలను చైతన్యవంతం చేస్తోందని, మనిషి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునే శక్తి మనిషికే వుంది. ఆ సమస్యలకు పరిష్కారాలు కూడా సమాజంలోనే వున్నాయి. సామాజిక అంశాల విశ్లేషణ, అధ్యయనాలను శాస్త్రీయ, హేతువాద దృక్పథంతో చేసే ఆలోచనని ప్రజానీకంలో ప్రోది చేయాలన్న ఆశయంతో పని చేసే ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థ జనవిజ్ఞాన వేదికలో సభ్యులు కావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని,ఒక ఉన్నతమైన శాస్త్రీయ సమాజం కోసం ప్రజాసైన్స్ ఉద్యమానికి తోడ్పాటు అందించాల్సిందిగా కోరుతున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డేడ రామ్ కుమార్, రైతు సంఘం నాయకులు కాండ్రేగుల రామ్ సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**ప్రత్యేక పూజలు, మొక్కుబడులు**



**అచ్యుతాపురం, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర జిల్లాలకే ప్రసిద్ధి చెందిన అచ్యుతాపురం మండలం,ముసలమ్మపాలెం గ్రామంలో ముసలితల్లి పండగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అచ్యుతాపురం మండలంతోపాటు ఇతర ప్రాంతాలు, జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ముసలితల్లి పండగకు పోటెత్తారు. ఆలయ కమిటీ ప్రతినిధులు కూండ్రపు దేవుడు, కూండ్రపు కొండడు, కూండ్రపు అర్జున్, హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేష కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హెూమాలు, అభిషేకాలు జరిగాయి. వీరికి వేదపండితులు ఆశీర్వాదం అందించారు.పండగను వైభవంగా నిర్వహించడానికి కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచిముసలితల్లి అమ్మవారికి వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు, చిడతలతో నృత్య ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కోలాటాల్లో విజేతలకు ఆలయ కమిటీ ప్రతినిధులు బహుమతులు అందించారు.

# రేషన్ డిపో పునప్రారంభం ఆనందదాయకం



**శ్రీకాకుళం, జూన్ 1, మేజర్‌న్యూస్:** రేషన్ డిపో పునప్రారంభం ఆనందదాయకమని, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక రాయి వీధి, బొందలీపురం వీధిలో రేషన్ డిపో పునప్రారంభంలో ఎమ్మెల్యే గొండు.శంకర్ పాల్గొని ప్రజలకు రేషన్ అందించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాతపద్ధతిలో రేషన్ అందించటం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారని, గత ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా కాకుండా వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ సరకుల పంపిణీ రోడ్లపైనే ఎండనక, వాననక నిలబెట్టి పంపిణీ చేసిన సంగతి తెలిసిందేనన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించి, ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి రేషన్ డిపోల ద్వారానే సరకుల పంపిణీకి చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు, పౌర శాఖా మంత్రి మనోహర్ ల ఆలోచనతో పున ప్రారంభమయ్యాయన్నారు. జిల్లాలో అన్ని రేషన్ దుకాణాల ద్వారా సరకులు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని, ఏ ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా చూసుకోవాలన్నారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగా కాన్సర్ తో బాధపడుతున్న కుటుంబానికి భరోసానిస్తూ రేషన్ స్వయంగా అందించటం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, మాదారపు. వెంకటేష్, ఇతర టీడీపీ నాయకులు, డీలర్ డిపో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు డి ఆర్ డిపోలు పునః ప్రారంభం



**కొయ్యూరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలుగుదేశం బిజెపి నాయకులు ఆదివారం మండలంలోని పలు పంచాయతీలలో డి ఆర్ డిపోలను నూతనంగా పునః ప్రారంభించి, నిత్యవసర సరుకు పంపిణీ చేశారు. రేవళ్లు, మర్రివాడ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జి.సి.సి. చైర్మన్ ఎం. వి. వి . ప్రసాద్ అధ్యక్షతన డిఆర్డిపోలను ప్రారంభించి, స్థానిక సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే డౌనూరు పంచాయతీ ధర్మవరం డిఆర్ డిపోను మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ తోట దొరబాబు ఆధ్వర్యంలో పునః ప్రారంభించారు. మరియు రావణ పల్లి గ్రామంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు అధ్యక్షతన సర్పంచ్ కాకూరు లక్ష్మి ఆధ్వర్యంలో డియర్ డిపోను ప్రారంభించి నిత్యవసర సరుకులను సరఫరా చేశారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ , ఈ విధానం వలన లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయంలో, ఏ విధమైన ఇబ్బంది పడకుండా నేరుగా రేషన్ డిపోల నుండి నిత్యవసర సరుకులు తీసుకోవచ్చునన్నారు. అలాగే దివ్యాంగులు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు డిపో డీలర్ ద్వారా సరుకులను ఇట్టి వద్దకే అందజేస్థారన్నారు. ఈ పద్ధతి వలన ప్రభుత్వ ఆదాయం తో పాటు ,ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని కూటమి ప్రభుత్వ భావించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడిన 79.47 కిలోల గంజాయి



**కొయ్యూరు, జూన్ 1, మేజర్‌న్యూస్:** కొయ్యూరు ఎస్సై పి కిశోర్ వర్మకు గంజాయి అక్రమ రవాణా గురించి వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు చీడిపాలెం పంచాయతీ ములకలపాడు గ్రామ శివారులో వాహన తనిఖీ లు చేస్తుండగా అన్నమయ్య జిల్లా పెద్దపాలెం గ్రామానికి చెందిన చినమేకల శ్రీనివాసులు అనే వ్యక్తి ఒరిస్సా నుండి 79.47 కేజీల గంజాయిని కారులో తరలిస్తూ పోలీసులకు చిక్కడు. ఈ గంజాయిని ఒరిస్సా నుండి బెంగళూరుకి తరలిస్తున్నట్టు ఎస్ఐ కిషోర్ వర్మ తెలిపారు . దీని విలువ సుమారు 3,97, 350రూపాయలనీ కిషోర్ వర్మ తెలిపారు. అలాగే గంజాయి తరలిస్తున్న కారుని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## సేవల తోనే ఉద్యోగులకు గుర్తింపు



**చింతపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** చింతపల్లి రేంజ్ పరిధిలో బీట్ అధికారిగా పనిచేస్తూ ,పదవీ విరమణ చేసిన ఎస్వి రమణను శనివారం స్థానిక అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు శనివారం స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బీట్ అధికారి భూషణం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విది నిర్వహణ లో చేసిన సేవల తోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ అటవీశాఖ జూనియర్ అసోసి యేషన్ అధ్యక్షుడు మాతే సింహాచలం లక్ష్మణరావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎం డి యు వ్యవస్థను రద్దు చేయకుండా కొనసాగింపునకు పునరాలోచన చేయాలి



**చింతపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల లో కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి వైకాపా ప్రభుత్వంలో రేషన్ లబ్ధిదారు ల సౌకర్యార్థం తీసుకువచ్చి, అమలు పరచిన ఎం డీ యు ల వ్యవస్థను నీరుగార్చి, రేషన్ లబ్ధిదారులను ఇబ్బంది పెట్టే విధానానికి కూటమి ప్రభుత్వం తెరతీయడం బాధాకరమని చింతపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ లో డీ ఆర్ డిపోల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీలో ఆనాడు అనేక అవకతవకలు చోటు చేసుకునేవన్నారు. అటువంటి పరిస్థితిని చక్కదిద్ది రేషన్ లబ్ధిదారు లకు పారదర్శకంగా నేరుగా ఇంటికే రేషన్ అందించే విధానాన్ని వైకాపా ప్రభుత్వం తీసుకు రావడమే గాక, ఆ విధానం ద్వారా ప్రజల మన్ననలు పొందిందన్నారు. దాన్ని చూసిన కూటమి ప్రభుత్వం కేవలం వైకాపా తీసుకువచ్చిన ఆ పథకాన్ని నీరుగార్చేందుకే యం డీ యు వ్యవస్థ ను రద్దు చేసి పాత విధానం లో డీ ఆర్ డిపోల వ్యవస్థ ను తెర మీదకు తీసుకు వచ్చిందని ఆరోపించా రు. ఈ విధానం వలన రేషన్ లబ్ధిదారులకు తీవ్ర అన్యా యం జరుగుతుందని ఆమె అభి ప్రాయం వ్యక్తం చేశారు. మన్య ప్రాంతం లో డి ఆర్ డిపోలకు కిలో మీటర్ల దూరం వెళ్లవలసిన పరిస్థితులు ఉన్నాయని, అటువంటి చోట ఈ విధానం మరింత ఇబ్బందులు కలిగిస్తుందని, వర్షాకాలంలో అయితే వాగులు వంకలు దాటవ లసిన పరిస్థితులు ఉన్నాయని, దృష్టిలో పెట్టుకుని మన్య ప్రాంతంలో ఎండియు వ్యవస్థ ద్వారానే నిత్యవసర సరుకులు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆమె కోరారు.

## డి ఆర్ డిపోల ద్వారా అందించే నిత్యవసర సరుకులను సద్వినియోగం చేసుకోండి

### జిసిసి డిఎం వెంకటేష్, తెదేపా నాయకుడు లక్ష్మణరావు



**చింతపల్లి, జూన్ 1, మేజర్‌న్యూస్:** గిరిజన సహకార సంస్థ, డి ఆర్ డిపోల ద్వారా అందిస్తున్న నిత్యవసర సరుకులు రేషన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ బుక్కా వెంకటేష్, స్థానిక తెదేపా సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న (పున: ప్రారంభించిన)డి ఆర్ డిపోల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని మండలం లోని చౌడుపల్లి డి ఆర్ డిపో లో ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఎండియు ల ద్వారా రేషన్ లబ్ధిదారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందని పరిస్థితి ఉండేదన్న విషయాన్ని గమనించిన కూటమి ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికి ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15 వ తేదీ లోపు డి ఆర్ డిపోల ద్వారా రేషన్ లబ్ధిదారులకు నిత్య వసర సరుకు లు అందించేందుకు వెసులుబాటు కల్పించారన్నారు. ఈ విధానం వలన రేషన్ లబ్ధిదారులు తమకు వీలున్న రోజులలో డిఆర్ డిపోలకు వచ్చి నిత్యవసర సరుకులు తీసుకు నేందుకు వీలుంటుందన్నారు. 65 ఏళ్లు నిండిన, అదేవిధంగా విక లాంగులు, దీర్ఘకాలిక రోగులకు సేల్స్ మాన్ ల ద్వారా ఇంటికే సరుకులను పంపించే కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జీ లలిత, జిసిసి మేనేజర్ సుగునాదం లు ప్రసంగించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో కూటమి నాయకులు దేపూరు వెంగళయ్య, అరడ వీర బాబు, శెట్టి నాగేశ్వరరావు, మధు, లోచల శాంతారావు, వీఆర్వో పద్మ, వైకాపా నాయ కుడు జీ సింహాచలం, స్థానిక సేల్స్ మాన్ కిల్లో అర్జున్, రేషన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి డిపోల ద్వారా మళ్లీ సరుకుల పంపిణీ ప్రారంభం



(భూమి పూజ నిర్వహిస్తున్న టిడిపి నేత దొన్నుదొర)

**అరకులోయ, జూన్ 1, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గంలో జిసిసి డిఆర్ డిపోల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ ప్రక్రియ మళ్లీ ప్రారంభమైంది. కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆ పార్టీకి చెందిన గిరిజన ప్రజాప్రతినిధులు ఆదివారం ప్రారంభించారు. అరకులోయ మండల కేంద్రంలో,పద్మాపురం మేజర్ పంచాయతీ కేంద్రంలో గల డిఆర్ డిపోలలో సరుకుల పంపిణీ ప్రక్రియను ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్. దొన్నుదొర అట్టహాసంగా ప్రారంభించగా, అనంతగిరి,డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో కూటమి ప్రభుత్వ నాయకులు,జెడ్పిటిసిలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచులు ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఇంతవరకు మూతపడి ఉన్న డిపోలలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం మొదలు కావడంతో తిరిగి ఆ డిపోల తలుపులు తెరుచుకున్నాయి. నాలుగు సంవత్సరాల తర్వాత మళ్లీ డిపోలను తెరిచి గతంలో మాదిరిగానే సరుకులు పంపిణీ చేస్తూ వినియోగంలోకి తీసుకువచ్చారు. 2021వ సంవత్సరంలో నుంచి ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న పద్ధతిలో పెనుమార్పులు తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వం డిపోల ద్వారా సరుకులు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో రేషన్ కార్డు దారులు నేరుగా డిపోల వద్దకు వెళ్లి సరుకులు తెచ్చుకుంటున్నారు. వాహనాల ద్వారా సరుకుల పంపిణీని ఆపేసి యధావిధిగా డిపోల ద్వారా సరుకులు అందజేస్తుండడం పట్ల లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్. దొన్నుదొర మాట్లాడుతూ నిత్యవసర సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం జూన్ ఒకటవ తేదీ నుంచి డిపోల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుందన్నారు. ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని,ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్. మహదేవ్,పొద్దు. అమ్మన్న,బూర్జ లక్ష్మి,ఎల్బీ. భీమరాజు,కిముడు. త్రినాథ్, కిల్లో. నాగరాజు,నీరజ,గంగ, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు సద్వినియోగం చేసుకోవాలి



**డుంబ్రిగుడ, జూన్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు ప్రతి ఒక్క లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల శ్రేణులు టి. సుబ్బారావు, ఎం. భీమరాజులు చెప్పారు. పో తంగి పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణములు పోతంగి, డుంబ్రిగుడ, బిల్లా పుట్టు, కోసంగి డిపోలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం కంటికి కునుకు లేకుండా నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందని చెప్పారు. ఒకపక్క రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ మరోపక్క రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రేషన్ డిపోల ద్వారా లబ్ధిదారులకు చౌక ధరలకు అందిస్తున్న రేషన్ సరుకులు ప్రతి ఒక్క లబ్ధిదారులు వినియోగించుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.